# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శనివారం
02-11-2024
వెల. రూ.5
• సంపుటి : 8 • సంచిక: 313
పేజీలు : 8

Hyderabad | Karimnagar | Nizamabad | Nallagonda | Mahaboobnagar | Warangal | Khammam | Amaravathi | Tirupathi | Kurnool | Eluru | Visakhapatnam | Ananthapuramu | Kadapa




## రేపటి నుంచి మళ్లీ ప్రచారం

వాయనాడ్‌లో ప్రియాంక గాంధీ రెండో దశ ఎన్నికల ప్రచారం షురూ

గాంధీ పార్కులో ర్యాలీ, మరో మూడు చోట్ల వేర్వేరుగా సమావేశాలు

**తిరువనంతపురం, నవంబర్ 1 :** కేరళలోని వాయనాడ్‌లో జరగనున్న లోక్‌సభ ఉప ఎన్నిక కోసం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ నవంబర్ 3 నుంచి మళ్లీ ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. నవంబర్ 3న ప్రియాంక గాంధీ తన సోదరుడు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో కలిసి బహిరంగ సభల్లో ప్రసంగిస్తారు. ప్రియాంక గాంధీ వయనాడ్ పర్యటన మిగతా 2లో...

## తప్పుడు వాగ్దానాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

కాంగ్రెస్ రాజకీయాలను జనం గుర్తించారు

కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాజకీయాలపై.. ప్రధాని వాఖ్యలు

కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ ఫైర్



**న్యూఢిల్లీ, నవంబర్ 1 :** కాంగ్రెస్ పార్టీ తప్పుడు హామీలతో ప్రజలను మభ్యపెట్టడానికే మిగతా 2లో...

## హర్యానా ఫలితాలపై తీవ్ర అసంతృప్తి..



ఈసీపై చట్టపరమైన చర్యలకు వెనకాడబోమని హెచ్చరిక

ఆ పని ఎన్నికల సంఘం అద్భుతంగా చేస్తోంది

కాంగ్రెస్ తీవ్ర విమర్శలు

**న్యూఢిల్లీ, నవంబర్ 1 :** హర్యానా ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్‌కు ఇంకా అనుమానాలు తీరడం లేదు. హర్యానా పోలింగ్ ముగియగానే ఎగ్జిట్ పోల్స్ వచ్చాయి. అన్ని కూడా మిగతా 2లో...

## జార్ఖండ్ ఎన్నికల మేనిఫెస్టోపై కసరత్తు

డిప్యూటీ సీఎం భట్టి, కేసీ వేణుగోపాల్ కీలక చర్చలు


జార్ఖండ్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం : డిప్యూటీ సీఎం భట్టి

**న్యూఢిల్లీ, నవంబర్ 1 :** మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ జార్ఖండ్ ఎన్నికల స్టార్ క్యాంపెయినర్లలో ఒకరైన కాంగ్రెస్ సీనియర్ నేత, తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆ రాష్ట్ర పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. పలు ప్రచార కార్యక్రమాలు, పార్టీ కీలక సమావేశాల్లో పాల్గొంటున్నారు. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి వ్యూహం.. విడుదల చేయాల్సిన మేనిఫెస్టోపై శుక్రవారం



సాయంత్రం రాంచీలో ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్, ఎన్నికల ఇంచార్జ్ భట్టి విక్రమార్క, జార్ఖండ్ పీసీసీ అధ్యక్షుడు కేశవ్ మహతో కమలేష్‌తో మిగతా 2లో...

## వరద ప్రళయం..



158 మంది మృతి

శోకసంద్రంలో స్పెయిన్

వీధుల్లో.. రైల్వే ట్రాక్‌పై గుట్టలుగా కార్లు

**మాడ్రిడ్, నవంబర్ 1 :** స్పెయిన్ దేశంలో వరద విధ్వంసం అంచనాలకు అందటం లేదు. వీధుల్లోకి పోటెత్తిన వరద అన్నింటినీ ఊడ్చేసింది. వీధుల్లోనే కాదు.. రైల్వే పట్టాలపై వేల సంఖ్యలో కార్లు కొట్టుకువచ్చాయి. వాలెన్సియా తూర్పు ప్రాంతం, మిగతా 2లో...

## విద్యాశాఖకు బీఆర్ఎస్ చేసింది శూన్యం

విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతో సీఎం పనిచేస్తున్నారు

బీఆర్ఎస్ హయాంలో విద్య వ్యవస్థ నాశనమైంది

మంత్రి సీతక్క

సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన విద్యాశాఖ

విద్యార్థులకు అందించే డైట్‌లో పోషకాహారం ఉండేలా మార్పులు చేయాలి

పదిరోజుల్లో కొత్త డైట్‌ను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకు రావాలి : సీఎం



**హైదరాబాద్, నవంబర్ 1 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్స్ ఛార్జీలు పెంచిన నేపథ్యంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, వివిధ సంక్షేమ విభాగపు సెక్రేటరీలు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. దీపావళి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలోని అన్ని గురుకుల విద్యా సంస్థలు, ప్రభుత్వ వసతి గృహాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్లలో విద్యార్థులకు డైట్ చార్జీలను భారీగా పెంచింది. డైట్ చార్జీల విషయంలో తమ కమిటీ ఇచ్చిన ప్రతిపాదనలు యథావిధిగా అమలు చేయడంపై అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు అందించే డైట్‌లో పోషకాహారం మిగతా 2లో...



## దర్యాప్తు స్పీడప్

జన్వాడ ఫామ్ హౌస్ కేస్

చేవెళ్ల పోలీస్ స్టేషన్‌కు రాజ్ పాకాల, విజయ్ మద్దూరి

**హైదరాబాద్, నవంబర్ 1 (మనం న్యూస్):** తెలంగాణ స్టేట్ పాలిటిక్స్‌లో కాకరేపిన జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు దూకుడు పెంచారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఆధారాలు సేకరించిన చేవెళ్ల ఎక్సైజ్ పోలీసులు దర్యాప్తు స్పీడప్ చేశారు. ఇందులో భాగంగానే శుక్రవారం జన్వాడ ఫామ్ హౌస్ కేసులో కీలక నిందితులైన కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల, విజయ్ మద్దూరిలను చేవెళ్ల ఎక్సైజ్ పోలీసులు విచారిస్తున్నారు. రాజ్ పాకాల ఇంట్లో జరిగిన పార్టీలో డ్రగ్స్ కోణాలపై అరా తీస్తున్న పోలీసులు.. మరోవైపు విజయ్ మద్దూరి ఫోన్‌కు సంబంధించి ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఈ కేసులో ఇది వరకే మోకిలా పోలీసులు రాజ్ పాకాలను, విజయ్ మద్దూరి విడివిడిగా దర్యాప్తు చేశారు. దీనికి కొనసాగింపుగా శుక్రవారం చేవెళ్ల ఎక్సైజ్ పోలీసులు నిందితులను విచారిస్తున్నారు. కాగా, రంగారెడ్డి జిల్లా శంకరపల్లి మండలం జన్వాడ పరిధిలో అక్టోబర్ 26న కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాలకు చెందిన ఫామ్హౌస్లో పార్టీ జరిగింది. అనుమతి లేకుండా పార్టీ నిర్వహించడంతో పాటు ఫారిన్ లిక్కర్ వాడినందుకు ఎక్సైజ్ యాక్ట్ కింద కూడా కేసు ఫైల్‌చేశారు. ఫామ్‌హౌస్‌లో నిర్వహించిన సోదాల్లో 12 ఫారిన్ లిక్కర్ బాటిల్స్.. ఢిల్లీ, మహారాష్ట్రకు చెందిన రెండు నాన్ డ్యూటీ లిక్కర్ బాటిల్స్.. 11 కేఎఫ్ బీర్లు.. 7.35 లీటర్ల టీజీ ఐఎంఎఫ్ఎల్ బాటిల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు పెద్ద మొత్తంలో మిగతా 2లో...

## 2025 తర్వాతే జనంలోకి కేసీఆర్

కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు

ప్రతి విషయం స్టడీ చేస్తున్నారు

ఎక్స్ వేదికగా వెల్లడి


రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తా!

ఆస్క్ కేటీఆర్ క్యాంపెయిన్‌లో నెటిజన్ల ప్రశ్నలకు కేటీఆర్ సమాధానాలు



**హైదరాబాద్, నవంబర్ 1 (మనం న్యూస్):** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జనంలోకి రావడానికి ఇంకో ఏడాదిపైనే పట్టొచ్చు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే స్వయంగా వెల్లడించడం గమనార్హం. అధికారం కోల్పోయిన తర్వాత ఆయన చాలా అరుదుగా ప్రజల్లోకి వస్తున్నారు. ఫాంహౌస్‌లో ప్రమాదం జరిగి తుంటి ఎముక విరగడంతో చాలా రోజుల పాటు ఆయన మంచానికే పరిమితమయ్యారు. కాస్తా కోలుకున్న కేసీఆర్ ఫిబ్రవరి 14న జరిగిన నల్లగొండ జలగర్జన సభకు హాజరయ్యారు. కృష్ణా నీళ్లలో వాటాను తెలంగాణ వదులుకోవడంపై తనదైన శైలిలో స్పందించారు. ఆయన పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అతి కష్టంగా కేవలం రెండు సార్లు మిగతా 2లో...

## ఏపీలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ప్రారంభం



**అమరావతి, నవంబర్ 1 (మనం న్యూస్):** శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం మండలం ఈదుపురంలో మహిళా లబ్దిదారు శాంతమ్మ ఇంటికి వెళ్లి ఉచిత గ్యాస్ సిలిండర్ అందజేసి అనంతరం స్వయంగా స్టవ్ వెలిగించి, టీ తయారుచేసి టీ తాగిన ఏపీ సీఎం చంద్రబాబు.



స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని శుక్రవారం యాదగిరిగుట్టలో గిరి ప్రదర్శన జరిగింది. ఈ గిరి ప్రదర్శనకు వందలాదిమంది నారసింహ భక్తులు యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఈవో భాస్కరరావు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

మనం



# దర్యాప్తు స్పీడప్

మొదటి పేజీతరువాయి...

క్యాసినో కాయిన్స్, ప్లేయింగ్ కార్డ్స్ సీజ్ చేశారు. పార్టీలో 22 మంది పురుషులు,18 మంది మహిళలతో పాటు ఐదుగురు పిల్లలున్నట్లు పోలీసులు గుర్తించారు. 22 మందికి డ్రగ్స్ ర్యాపిడ్ టెస్టులు చేయగా ప్రముఖ వ్యాపారి విజయ్ మద్దూరి కొకైన్ తీసుకున్నట్లు నిర్ధారణయింది. ఎన్‌జూడీపీఎస్‌యాక్ట్ కింద కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల (50), విజయ్ మద్దూరి (55), ఫామ్‌హౌస్‌మేనేజర్ కార్తీక్(30)పై మోకిలా పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో ఏ1గా రాజ్‌పాకాల, ఏ2గా విజయ్‌మద్దూరి, ఏ3గా కార్తీక్‌జూను చేర్చారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ పాకాల స్వయాన కేటీఆర్ బామ్మర్ది కావడంతో జన్వాడ ఫామ్ హౌస్ కేసు పొలిటికల్ టర్న్ తీసుకుంది. దీంతో పోలీసులు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని విచారణ ముమ్మరం చేశారు.

## రేపటి నుంచి మళ్లీ ప్రచారం

మొదటి పేజీతరువాయి...

గురించి శుక్రవారం సమాచారం ఇస్తూ.. నవంబర్ 7 వరకు కేరళలో ఉంటారని కాంగ్రెస్ తెలిపింది. ఈ సందర్భంగా ఆమె ఎన్నికల ప్రచారంతో పాటు కార్యకర్తలతోనూ సంభాషించనున్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ పార్టీ అభ్యర్థి ప్రియాంక గాంధీ తన సోదరుడు రాహుల్ గాంధీతో కలిసి నవంబర్ 3వ తేదీ ఉదయం 11 గంటలకు మనంతవాడిలోని గాంధీ పార్కులో ర్యాలీకి హాజరవుతారు. ఈ ర్యాలీతో ఆమె ఎన్నికల ప్రచారం ప్రారంభం కానుంది. ర్యాలీ అనంతరం ఆమె అదే రోజు మరో మూడు చోట్ల వేర్వేరుగా సమావేశాలు కూడా నిర్వహించనున్నారు. పార్టీ ప్రకటన ప్రకారం తన సోదరి ప్రియాంకతో కలిసి ఉమ్మడి ర్యాలీతో పాటు రాహుల్ గాంధీ ఆర్ఐసీలో ప్రతిపాదించిన మరో ర్యాలీలో ప్రసంగిస్తారు. నవంబర్ 4న కల్పేట, సుల్తాన్ బతేరి అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ఐదు చోట్ల ప్రియాంక సభలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ తెలిపింది. నవంబర్ 5, 6, 7 తేదీల్లో ప్రియాంక గాంధీ ప్రచార షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదని పార్టీ వర్గాలు తెలిపాయి.

## వరద ప్రళయం..

మొదటి పేజీతరువాయి...

కాస్టిల్లా లా మండచా, అండలూసియా ప్రాంతాల్లో వీధులన్నీ విధ్వంసాన్ని తలపిస్తున్నాయి. స్పెయిన్‌లో వరదలు కనీవిని ఎరగని రీతిలో ప్రళయం సృష్టిస్తున్నాయి. వరదల దాటికి మృతుల సంఖ్య 158కు చేరింది. వందలాది మంది గల్లంతయ్యారు. చాలా మంది బురదలో కూరుకుపోయారు. 1200 మంది సైనికులు సహాయక చర్యలు చేపడుతున్నారు.హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని రక్షణ మంత్రి మార్గరీటా రోబుల్స్ కాడెనా సెర్ తెలిపారు. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ఇండ్లు, అపార్ట్‌మెంట్లలోకి భారీగా వర్షపు నీరు వచ్చి చేరింది. హఠాత్తుగా వచ్చిన వరదలతో జనజీవనం అతలాకుతలం అయ్యింది. నదులన్నీ పొంగి వీధులను ముంచెత్తాయి. రైల్వే లైన్స్, రోడ్లన్నీ నీటమునిగాయి. ప్రజా రవాణా స్తంభించిపోయింది. ప్రాణాలు కాపాడుకునేందుకు చాలామంది చెట్లు ఎక్కారు. కుండపోత వర్షం, వడగళ్ల వాన లు వాలెన్సియాలోని తూర్పు ప్రావిన్స్‌తో సహా పలు ప్రాంతాల వీధులన్నీ నదులుగా మారాయి. ఇళ్లలోని గ్రౌండ్ ఫ్లోర్లలోకి ప్రవేశించడంతో కార్లు కొట్టుకుపోయాయి. స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ గురువారం వాలెన్సియాను సందర్శించారు. విధ్వంసకర వరదల వల్ల ప్రభావితమైన ప్రాంతాలకు ప్రభుత్వం పూర్తి సహాయాన్ని అందజేస్తుందని హామీ ఇచ్చారు. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని కోరారు.

## తప్పుడు వాగ్దానాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

మొదటి పేజీతరువాయి...

పరిమితమైందని, ఇప్పుడు ప్రజలు కూడా గ్రహించారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అమలు చేయడానికి అసాధ్యమని తెలిసి కూడా కాంగ్రెస్ పార్టీ ప్రచారం వెంబడి ప్రచారం హామీలు గుప్పిస్తూనే ఉందని విమర్శించారు. అయితే కాంగ్రెస్ ఇస్తున్న హామీలు ఎప్పటికీ నెరవేరమనే విజయం ప్రజల ముందు బహిర్గతమైందన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఆర్థిక పరిస్థితి, అభివృద్ధి రెండూ దెబ్బతిని, మరింత అధ్వాన్న స్థితిలోకి జారిపోతున్నాయని వరుస ట్వీట్లలో మోదీ విమర్శలు గుప్పించారు. 'కాంగ్రెస్ పార్టీ అసాధ్యం కాని హామీలు తేలిగ్గా ఇవ్వడం నేర్చుకుంది. తాము ఇచ్చే హామీలు ఎప్పటికీ నెరవేరని తెలిసి కూడా ఒక ప్రచారం తరువాత మరో ప్రచారంలో తప్పుడు హామీలు ఇస్తూనే ఉంది. అయితే ఇప్పుడు ప్రజల ముందు వారి డొల్లతనం బయటపడింది'' అని మోదీ అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలో ఈరోజు పరిస్థితి చూస్తే ఆర్థిక ఆరోగ్యం, అభివృద్ధి పథం అనేవి దయనీయ పరిస్థితికి చేరుకున్నాయని చెప్పారు. హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. ఇది ఆయా రాష్ట్ర ప్రజలను దారణంగా మోసగించడమేనని చెప్పారు. కాంగ్రెస్ రాజకీయాలకు పేదలు, యువకులు, రైతులు, మహిళలు బాధితులుగా మారానని, చివరకు అమలులో ఉన్న పథకాలను కూడా నీరుగారిపోతున్నాయన్నారు. కాంగ్రెస్ తప్పుడు హామీల సంస్కృతి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, హర్యానా ప్రజలు ఇటీవలే కాంగ్రెస్ పార్టీ డొల్ల హామీలను తిప్పికొట్టి సుస్థిర ప్రభుత్వం కోసం బీజేపీని మూడోసారి గెలిపించారని మోదీ గుర్తుచేశారు.

### ఖర్గే వ్యాఖ్యల నేపథ్యంలో..

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఇటీవల బడ్జెట్‌కు అనుగుణంగా హామీలు ఇవ్వాలంటూ కాంగ్రెస్ యూనిట్లకు సూచలను ఇచ్చిన క్రమంలో మోదీ తాజా వ్యాఖ్యలు చేశారు. జ్రాగత్తగా పరిశీలించే హామీలు ఇవ్వాలని, ఎలాంటి ప్రణాళిక లేకుండా హామీలు ప్రకటించడం పలు ఆర్థిక సమస్యలు తలెత్తి, భవిష్యత్ తరాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పార్టీ విభాగాలకు ఖర్గే దిశానిర్దేశం చేశారు. ఒకేసారి 5,6,10, 20 అంటూ హామీలు ఇవ్వవద్దని, బడ్జెట్ ప్రాతిపదికగానే హామీలు ప్రకటించాలన్నారు. లేదంటే దివాళా తప్పదన్నారు. రోడ్లకు ఖర్చు చేసేందుకు డబ్బులు లేకపోతే ప్రతి ఒక్కరూ నిలదీస్తారని, ప్రభుత్వం విఫలమైతే భవిష్యత్ తరాలకు ఏమీ చేయలేదనే చెడ్డపేరు వస్తుందని, అందుకు బాధ్యులైన వారిని పదేళ్ల పాటు ప్రజలు దూరం పెట్టేస్తారని హితవు పలికారు.

# విద్యాశాఖకు బీఆర్ఎస్ చేసింది శూన్యం

మొదటి పేజీతరువాయి...

ఉండేలా మార్పులు చేయాలని అధికారులకు సూచించారు. పదిరోజుల్లో కొత్త డైట్‌ను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సీఎం అధికారులను ఆదేశించినట్లు సమాచారం.

విద్యార్థుల బాధలు తెలిసిన రేవంత్ రెడ్డి సీఎంగా వున్నారని, విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం సచివాలయంలో పంచాయతీరాజ్ గిరిజన అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ.. అందుకే ఎన్నడు లేని విధంగా హాస్టల్, గురుకుల విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ 40% పెంచడం జరిగిందని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విద్యార్థులకు 40 శాతం చార్జీలను పెంచిన సీఎంకి ధన్యవాదాలు తెలిపారు. డైట్ చార్జీలు ఏడేండ్లుగా, కాస్మెటిక్ చార్జీలు గత 16 సంవత్సరాలుగా పెరగలేదని ఆమె అన్నారు. ఏడు సంవత్సరాల క్రితం డైట్ చార్జీలు కొంచెం పెంచి.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుందని, ఏడేళ్లుగా ధరలు విపరీతంగా పెరిగిన అనుగుణంగా డైట్, కాస్మెటిక్ ఛార్జీలు పెంచలేదని ఆమె మండిపడ్డారు. దీంతో పిల్లలు అర్ధాకలితో ఇబ్బందులు పడ్డారని, విద్యా శాఖకు బీఆర్ఎస్ చేసింది శూన్యమని ఆమె మండిపడ్డారు. బీర్ఎస్ హయాంలో విద్య వ్యవస్థ నాశనమైందని ఆమె అన్నారు. పదేళ్ళు అధికారంలో ఉండి టాయిలెట్స్ కట్టలేదు.. తాగు నీరు, మౌలిక వసతులు కల్పించలేదని మంత్రి సీతక్క విమర్శించారు. ఈ సమస్యలను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి పాఠశాలల్లో మౌలిక సదుపాయల కల్పన కోసం ప్రత్యేక దృష్టి పెట్టారని, డైట్, కాస్మెటిక్ చార్జీలు పెంచడంతో 7.65 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి జరగనుందన్నారు. పిల్లలకు కడుపునిండా భోజనం పెట్టాలని పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్, కాస్మెటిక్ చార్జీలను పెంచిన సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. ఇక హాస్టల్ విద్యార్థులు అర్ధాకలితో అవస్థలు పడాల్సిన అవసరం లేదని, పెంచిన చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లది హాస్టల్ సిబ్బందిది అని ఆమె అన్నారు. హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మెటిక్ చార్జీలు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లిస్తామని ఆమె తెలిపారు. పెంచిన చార్జీలు అందుకుబోతున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే విద్యార్థులకు అసలైన దీపావళి అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు.

# రైతుల ఆదాయం పెంచేలా ఉపాధి హామీ పనులు..

**రూ.1,372 కోట్ల నిధులతో ప్రణాళికలు**

**మంత్రి సీతక్క సమీక్షా సమావేశం**

**హైదరాబాద్, నవంబర్ 1 (మనం న్యూస్):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్) రాష్ట్రంలో పకడ్బందిగా అమలు చేయాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ అమలు పై పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రణాళిక బద్ధంగా పనులు చేయించాలని సూచించారు. రైతుల ఆదాయం పెంచేలా, ఉపాధి హామీ నిధులతో వ్యవసాయ అనుబంధ పనులకు ప్రధాన్యత ఇవ్వాలన్నారు. శాశ్వతంగా నిలిచేలా ఉపాధి హామీ పనులు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద రూ. 1,372 కోట్లతో రైతుల ఆదాయం పెంచేందుకు, గ్రామీణ అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం అయ్యాయని తెలిపారు. ఇందులో వ్యవసాయ పొలాలకు బాటలు, 2,700 ఎకరాలలో పండ్ల తోటలు, వర్షపు నీటి నిల్వ, చెక్ డ్యాములు, బోర్వెల్ రీఛార్జ్ గుంతలు, గ్రామ మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించారు.

మహిళా సంఘాలకు పశు కొట్టాలు, వర్మి కంపోస్టు వంటి ప్రాజెక్టులు కల్పించి ఉపాధి అవకాశాలు పెంచే దిశగా చర్యలు, అమలు ప్రణాళికలపై అధికారులతో చర్చించినట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు.

# హర్యానా ఫలితాలపై తీవ్ర అసంతృప్తి..

మొదటి పేజీతరువాయి...

కాంగ్రెస్ వైపే ఉన్నాయి. కాంగ్రెస్‌దే అధికారం అంటూ ఊదరగొట్టాయి. కానీ ఫలితాలు వెలువడే సరికి అంతా రివర్స్ అయింది. ఊహించని విధంగా బీజేపీ అధికారం చేజిక్కించుకుంది. ముచ్చటగా మూడోసారి కమలం పార్టీ హ్యాట్రిక్ కొట్టింది. దీంతో కాంగ్రెస్ భారీ షాక్‌కు గురైంది. ఎన్నికల సంఘాన్ని కలిసి ఫిర్యాదు చేసింది. ఈసీ మాత్రం కాంగ్రెస్ ఆరోపణ లను అప్పుడే తోసిపుచ్చింది. తాజాగా మ రోసారి కాంగ్రెస్ ఆరోపణలు చేయడంతో ఈసీ స్పందించి ఖండించింది. ఈ సంద ర్భంగా ఎన్నికల సంఘం కీలక వ్యాఖ్యలు చేసింది. కాంగ్రెస్ ఎగ్జిట్ పోల్స్ నమ్ముకుని మోసపోయిందంటూ ఎద్దేవా చేసింది. తమకు ఫలితాలు అనుకూలంగా రాకపోవడంతో కాంగ్రెస్ నిరాధార అరోపణలు చేస్తోందని మండిపడింది. ఈవీఎంలు ట్యాంపరింగ్ చేయడం సాధ్యం కాదని వ్యాఖ్యానించింది. తాజాగా ఎన్నికల సంఘం తీరును కాంగ్రెస్ ఆక్షేపించింది. ఈసీ తీరు.. కాంగ్రెస్‌ను అవమానించే విధంగా ఉందని పేర్కొంది. ఈసీ వ్యాఖ్యలు బాధ్యతారహితంగా ఉన్నాయని తెలిపింది. ఈసీ స్పందన, వాడిన భాష సరిగ్గా లేదని ధ్వజమెత్తింది. ఈసీ తీరు ఇలానే ఉంటే చట్టపరమైన చర్యలకు కూడా వెనుకాడబోమని వార్నింగ్ ఇచ్చింది. ఈ మేరకు శుక్రవారం కాంగ్రెస్.. ఈసీకి లేఖ రాసింది. సమస్యలను తెలియజేసేందుకు మాత్రమే భారత ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేశామని, అంతేగానీ ప్రధాన ఎన్నికల కమిషనర్, ఈసీ కార్యాలయాన్ని గౌరవిస్తున్నామని పేర్కొంది. కానీ ఎన్నికల సంఘం సమాధానాలు మాత్రం మరోలా ఉంటున్నాయని తెలిపింది. తన స్వతంత్రతను పూర్తిగా పక్కనపెట్టడమే ప్రస్తుతం ఈసీ లక్ష్యంగా పెట్టుకుందని, ఆ విషయంలో ఎన్నికల సంఘం అద్భుతమైన పనితీరు చూపుతోందని విమర్శలు గుప్పించింది. 'ఎన్నికల సంఘం తమకు తాను క్లీన్ చిట్ ఇవ్వడంలో ఆశ్చర్యం లేదు. అయితే ఈసీ స్పందన, వాడిన భాష, పార్టీపై చేసిన ఆరోపణలు వంటి అంశాలు మేము తిరిగి లేఖ రాసేందుకు కారణమయ్యాయి. ఎన్నికలు, ఫలితాలపై లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేయడం ఎన్నికల సంఘం బాధ్యత. అయితే తన విధిని ఈసీ మరిచిపోయినట్లు అనిపిస్తోంది.' అని కాంగ్రెస్ ఆరోపించింది. ఈసీ ఇదే తరహా భాషను కొనసాగిత్తే.. అలాంటి వ్యాఖ్యలను తొలగించేందుకు న్యాయపరమైన ఆశ్రయం పొందడం తప్ప తమకు మరో మార్గం లేదు' అంటూ లేఖలో తీవ్రంగా స్పందించింది. లేఖపై కేసీ వేణుగోపాల్, అశోక్ గహ్లోత్, అజయ్ మాకెన్ సహా తొమ్మిది మంది సీనియర్ నేతలు సంతకం చేశారు.

# కేటీఆర్ పాదయాత్ర ప్రజల కోసం కాదు



**కేటీఆర్ రాజకీయాలు బంద్ చేసి.. అమెరికా వెళ్లి బాత్ రూంలు కడుక్కో**

**ఎంపీ రఘునందన్ రావు**

**సంగారెడ్డి, నవంబర్ 1 (మనం న్యూస్):** ప్రస్తుత రాజకీయాలు ఏమాత్రం బాగోలేవని, ఒకానొక దశలో రాజకీయాల నుంచి తప్పుకోవాలని అనుకున్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు ఎంపీ రఘునందన్ రావు కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం సంగారెడ్డిలో రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయాల నుండి తప్పుకోవాలని ఉందని కేటీఆర్ అన్నారు.. మరీ ఆయన రాజకీయాలు మానేస్తానంటే ఎవరూ వద్దన్నారని ప్రశ్నించారు. రాజకీయాలు బంద్ చేసి.. అమెరికా వెళ్లి బాత్ రూంలు కడుక్కో అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పాదయాత్ర చేస్తానన్న కేటీఆర్ కామెంట్స్‌పైన రఘునందన్ రావు రియాక్ట్ అయ్యారు. అధికారంలో ఉన్న పదేళ్లు కేటీఆర్ ప్రజలను కలిసే సమయం దొరకలేదు. అధికారం పోగానే పాదయాత్ర చేస్తానంటున్నాడని విమర్శించారు. కేటీఆర్ పాదయాత్ర ప్రజల కోసం కాదని.. డబ్బు, అధికారం, ఫామ్ హౌస్ కోసమన్నారు. కాంగ్రెస్ పాలనతో మీకు పది నెలల్లోనే విసుగొస్తే.. అదే పాలన చేసిన మిమ్మల్ని పదేళ్ల ప్రజలు ఎలా భరించారని నిలదీశారు. మీ నాన్న 10 నెలలుగా ఫామ్ హౌస్‌లో ఉన్నారు.. తెలంగాణ ప్రజలకు ఏమైనా నష్టం జరిగిందా అన్న రఘునందన్ రావు.. కేటీఆర్ పాదయాత్ర కాదు.. మోకాళ్ళ యాత్ర చేసిన ప్రజలు విశ్వసించరని ఎద్దేవా చేశారు. కేటీఆర్‌కు తన నాన్న, చెల్లె, బావతో పాటు ఎవరిపై నమ్మకం లేదన్నారు. కేటీఆర్ బామ్మర్ది ఫామ్ హౌస్ కేసులో పాలేవో.. నీళ్ళెవో తెలాలంటే సీసీ ఫుటేజ్ బయట పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఆడవాళ్లు తాగుతారని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ అంటున్నారు.. తెలంగాణలో ఎక్కడైనా ఆడవాళ్లు తాగుతారా అని ప్రశ్నించారు. దీపావళికి బజార్లలో బాంబులు పేలాయి కానీ పొంగులేటి చెప్పిన కుక్క తోక పటాకులు కూడా పేలలేదని మంత్రి పొంగులేటి కామెంట్స్‌పై సెటైర్ వేశారు.

# 2025 తర్వాతే జనంలోకి కేసీఆర్

మొదటి పేజీతరువాయి...

మాత్రమే అసెంబ్లీకి వచ్చారు. తొలుత ప్రమాణస్వీకారోత్సవానికి వచ్చారు. ఆ సందర్భంగా ఆయన స్పీకర్ చాంబర్‌లోనే ప్రమాణం చేశారు. అనంతరం బడ్జెట్ సమావేశాల సందర్భంగా మరోమారు అసెంబ్లీకి వచ్చారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం పూర్తి కాకుండానే సమావేశం నుంచి బయటికి వచ్చి మీడియాతో మాట్లాడి వెళ్లారు.

తర్వాత ఎర్రవల్లి ఫాంహౌస్‌కు వెళ్లిన కేసీఆర్ మీడియా ముందుకుగానీ, అసెంబ్లీకి గానీ రాలేదు. జైలు నుంచి విడుదలైన బయటికి ఎమ్మెల్సీ కవిత ఎర్రవల్లి ఫాంహౌస్‌కు వెళ్లి తండ్రి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆ తర్వాత కేసీఆర్ కనిపించడం లేదు. దీనిపై అధికార పక్షం పలుమార్లు ఆందోళన వ్యక్తం చేసింది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు.. కేసీఆర్ బయటికి రావాలని డిమాండ్ చేసినా ఆయన మాత్రం తొణకలేదు. దీపావళి సందర్భంగా కేటీఆర్ అసలు విషయం బయటపెట్టడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఆయన అప్పటి వరకూ ఫాంహౌస్‌లోనే కాలం వెళ్లదీస్తారా..? అన్నది హాట్ టాపిక్‌గా మారింది.

### ప్రతి విషయం స్టడీ చేస్తున్నారు

ట్విట్టర్ వేదికగా జరిగిన ఆస్క్ కేటీఆర్ క్యాంపెయిన్‌లో ఓ నెటిజెన్ 'కేసీఆర్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎప్పుడు వస్తారు.. యాక్టివ్‌గా లేకపోవడానికి కారణలేమిటి?'అని కేటీఆర్‌ను అడగగా.. కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని బదులిచ్చారు. ప్రతి విషయాన్ని ప్రత్యేకంగా అధ్యయనం చేస్తున్నారని. అన్ని విషయా పార్టీ కార్యక్రమాల విషయంలో తమకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్నారంటూ సమాధానం ఇచ్చారు.

2025 తర్వాత ప్రజల్లోకి వచ్చి విస్తృతంగా పర్యటిస్తారని క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు సమయం ఇస్తున్నారని చెప్పారు. ప్రస్తుత రాజకీయాలు ఏమాత్రం బాగోలేవని, ప్రజా జీవితంలో నా కుటుంబ సభ్యులు ఇబ్బంది పడ్డారని తెలిపారు. ఒకనొక దశలో రాజకీయాల నుంచి తప్పుకోవాలని అనుకున్నానని పేర్కొన్నారు. కానీ, ప్రజల కోసం నిలబడి పోరాడుతున్నానని కేటీఆర్ అన్నారు.

### తప్పేం లేదు

బాధ్యత గల ప్రతిపక్ష నేతగా ప్రభుత్వానికి కేసీఆర్ సమయం ఇవ్వడంలో తప్పేమి లేదని కేటీఆర్ చెప్పారు. పదేళ్ల అధికారంలో ఉన్న తర్వాత వచ్చే అసమ్మతి కారణంగానే ఓడిపోయినట్లు ఓటమి గల కారణాన్ని చెప్పారు. ఎన్నికల సమయంలో తప్పు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ అని మండిపడ్డారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలు ప్రజల్లో తప్పుడు ఆశలు రేకెత్తించాయని అన్నారు. నిజం చెప్పాలంటే ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచి అంటూ ఏమీ లేదు అని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ.. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు వదిలిపెట్టం అని వార్నింగ్ ఇచ్చారు.

### పాదయాత్ర చేస్త

కార్యకర్తల ఆకాంక్ష మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని కేటీఆర్ తెలిపారు. ఆస్క్ కేటీఆర్ కార్యక్రమంలో అభిమానులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. ప్రజల పక్షాన కొట్లాడటం తమ బాధ్యతని చెప్పారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం పక్కా అని అన్నారు. అధికారంలోకి రాగానే పార్టీ నేతలపై అక్రమంగా కేసులు పెడుతున్న పోలీసులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# జార్ఖండ్ ఎన్నికల మేనిఫెస్టోపై కసరత్తు

మొదటి పేజీతరువాయి...

పాటు కాంగ్రెస్ సీనియర్ నేతలు గులాం అహమద్ మీర్ సాబ్, గౌరవ్, బికే హరిప్రసాద్, ఎలక్షన్ ఇన్చార్జి రామేశ్వర రావు తదితరులు మేనిఫెస్టోలో పొందుపర్చాల్సిన అంశాలపై కీలక చర్చలు జరిపారు. ఇక మహారాష్ట్రలో నవంబర్ 20వ తేదీన సింగిల్ ఫేజ్లో ఎన్నికలు జరగనుండగా.. జార్ఖండ్కు మాత్రం రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 13, 20 తేదీల్లో ఆ రాష్ట్రానికి ఎన్నికలు జరగనున్నాయి. కాగా, ఇటీవల జరిగిన హర్యానా, జమ్ము కాశ్మీర్ అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైన విషయం తెలిసిందే. ఈ జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కర్ణాటక, తెలంగాణ ఎన్నికల ఫలితాలు రిపీట్ అయ్యేలా కాంగ్రెస్ కూటమి వ్యూహాలు రచిస్తోంది.

### జార్ఖండ్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం : డిప్యూటీ సీఎం భట్టి

జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని పార్టీ స్టార్ క్యాంపయినర్ తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. రాంచీలోని జేకే హాల్లో సంవాద్ మీటింగ్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికలలో ప్రచార వ్యూహాలు, ఎన్నికల హామీలు, కూటమి



భాగస్వామ్య పక్షాల మధ్య సమన్వయం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జార్ఖండ్ పురోగతి కోసం వ్యూహరచన చేస్తుందని చెప్పారు. కూటమి ఎన్నికల హామీలు, కార్యక్రమాల గురించి చర్చించడంతో పాటు చేపట్టాల్సిన కార్యక్రమాలను నిర్దేశించుకున్నామని ఆయన తెలిపారు. కార్యకర్తలంతా సమన్వయంగా పనిచేస్తే మనం జార్ఖండ్ లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. దేశాన్ని రక్షించడం కోసం, రాజ్యాంగ మౌళిక సూత్రాలను కాపాడడంతో పాటు దేశ వనరులను కాపాడుకోవాలంటే ఇండియా కూటమికి ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరముందన్నారు. ప్రస్తుత బీజేపీ పాలనలో సంపన్న పెట్టుబడి దారులు ఈ దేశాన్ని దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. బీజేపీ పాలనలో దేశం నానాటికి వెనక్కి వెళుతుందని విమర్శించారు. దళిత, బలహీన వర్గాలు, మైనార్టీలు సహా అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ఈ సమావేశానికి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సీ.వేణుగోపాల్ సహా అ పార్టీ జాతీయ, రాష్ట్ర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కీలక దశలో విచారణ

**మరోసారి కాళేశ్వరం కమిషన్ గడువును పొడిగింపు!**

**హైదరాబాద్, నవంబర్ 1 (మనం న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిన అవకతవకలపై న్యాయ విచారణకు ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును ప్రభుత్వం మరోసారి పొడిగించే అవకాశం కనిపిస్తున్నది. ఈ కమిషన్ ప్రస్తుత గడువు నేటితో ముగియనుండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఇందుకు సంబంధించిన దస్త్రం ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో ఉందని, మరో రెండు నెలల పొడిగిస్తూ నేడో రేపో ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ కానున్నట్లు తెలుస్తున్నది. ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు ఎక్స్‌టెండ్ చేయనున్నట్లు సమాచారం. కాళేశ్వరం అంశంలో జరిగిన అవకతవకలపై వంద రోజుల్లో నివేదిక ఇవ్వాలని జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో కమిషన్ను ఏర్పాటు చేస్తూ అప్పట్లో నియామక ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. అయితే కమిషన్ ఏర్పాటు చేసిన సమయంలో ఇచ్చిన మొదటి వంద రోజుల గడువు ఈ ఏడాది జూన్ నెలాఖరుతో పూర్తయింది. కానీ విచారించాల్సిన అధికారులు ఎక్కువ మంది ఉండటంతో విచారణ పూర్తి కాలేదు. దాంతో ప్రభుత్వం గడువును ఆగస్టు 31 వరకు పొడిగించింది. ఈ క్రమంలో టెక్నికల్ నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ రిపోర్టులు ఆలస్యం కావడంతో మరో రెండు నెలలను పొడిగించింది. ఆ గడువు నేటితో ముగియనున్నది. ఈ క్రమంలో ఇప్పటికే పలువురు ఐఏఎస్లను ఓపెన్ కోర్టులో విచారిస్తున్న తరుణంలో విచారణ కీలక దశకు చేరుకున్నది. దీంతో కమిషన్ గడువును మరోసారి పొడిగించాల్సిన అవసరం ఉన్నందున ప్రభుత్వం పెంపు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# రేవంత్ సర్కార్.. బోనస్ బోగస్..

**హరీశ్ రావు ఆసక్తికర ట్వీట్**

**హైదరాబాద్, నవంబర్ 1 :** లారీల కొరత కారణంగా కాంటా వేయకపోవడంతో, నల్గొండ జిల్లా కట్టంగూర్ ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యాన్ని రైతులు మిల్లర్లలో అమ్ముకునేందుకు తిరిగి తీసుకెళ్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు స్పందిచారు. శుక్రవారం ఎక్స్ వేదికగా తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీల ఫోటోను పోస్ట్ చేశారు. లాభసాటి వ్యవసాయమని, అన్ని పంటలకు బోనస్ అని, హామీ ఇచ్చి రైతులను నట్టేట ముంచింది కాంగ్రెస్ పార్టీ అని హరీశ్ రావు ఆరోపించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో కనీస మద్దతు ధరకు ధాన్యాన్ని అమ్ముకోలేని దుస్థితికి రైతును దిగజార్చిన రేవంత్ సర్కార్.. బోనస్ బోగస్ అయ్యిందన్నారు. కనీస మద్దతు ధరకు ధాన్యాన్ని కొని రైతులను ఆదుకోవాలి అని, రైతుల పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు ట్వీట్ చేశారు.

# టీఎస్పీఎఫ్ ఆధీనంలోకి సచివాలయం..

**హైదరాబాద్, నవంబర్ 1 :** రాష్ట్ర సచివాలయానికి ఉన్న తెలంగాణ స్పెషల్ పోలీస్ భద్రతను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే తొలగించింది. ఆ స్థానంలో తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ విభాగానికి బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారమే ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా టీజీఎస్పీఎఫ్ కమాండెంట్ దేవీదాస్‌ను ప్రధాన భద్రతాధికారిగా నియమించారు. సచివాలయానికి మొత్తం 212 మంది సిబ్బందిని కేటాయించారు. వారంతా గస్తీ, సాయుధ గార్డులుగా విధులు నిర్వర్తించనున్నారు. దీంతో శుక్రవారం నుంచి టీజీఎస్పీఎఫ్ సిబ్బంది ఒక్కొక్కరుగా విధుల్లో జాయిన్ అవుతున్నారు.

# గ్రామాలలో చర్చిలకు పర్మిషన్ ఉందా...?

- విదేశీ మత సంస్థ హిందువుల మధ్య చిచ్చు పెట్టేనా...!
- ప్రభుత్వ స్థలంలో చర్చీలు కట్టవచ్చా...
- తిమ్మారెడ్డిపల్లిలో చిచ్చు పెట్టిందెవరు?
- ఆక్రమనదారుకే పోలీసులు వంత
- కబ్జాదారుని వదిలి... అడ్డగించిన వారిపై కేసులా?
- ఇంత జరుగుతున్నా నోరు మెదపని రెవెన్యూ అధికారులు
- చర్చి కట్టేది మాజీ ఐపిఎస్‌యేన?
- ప్రార్థన మందిర నిర్మాణం విషయంలో చెలరేగిన గొడవలు ఇంతలో ముగిసేనా...?



**కొండపాక, నవంబర్ 1 (మనం న్యూస్):** ప్రభుత్వ స్థలంలో క్రిస్టియన్ ప్రార్థన మందిరాన్ని నిర్మిస్తున్న విషయంలో చెలరేగిన గొడవలు చెలికిచిలికి గాలి వానగా మారి అరెస్టులకు దారితీసింది. ఇందులో స్థానిక ఎంపీ సైతం కల్పించుకొని పోలీసుల తీరును తప్పు బట్టి నిలదీశారు. అందుకు సంబంధించిన వివరాల్లోకి వెళ్తే గత వారం రోజుల నుండి సిద్దిపేట జిల్లా కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ఏమి జరుగుతుందని అందరి చూపు అటువైపుగా మళ్ళింది. తిమ్మారెడ్డిపల్లి పరిధి సార్లవాడలో 131 ప్రభుత్వ సర్వేనెంబర్ లో నూతనంగా నిర్మిస్తున్న చర్చిని పడగొట్టారు. అప్రమత్తమైన పోలీసులు పడగొట్టిన పలువురిని అరెస్టు చేశారు. అసలు విషయానికి వస్తే సార్లవాడలో ఏ వ్యక్తి కూడా క్రిస్టియన్ మతానికి సంబందించిన వ్యక్తులు లేరు. అయినప్పటికీ హైదరాబాదుకు చెందిన ఓ వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలో రాత్రికి రాత్రే చర్చి నిర్మాణం కొనసాగిస్తున్నాడు. గ్రామానికి చెందిన కొంతమంది చర్చి నిర్మాణానికి పర్మిషన్ ఇవ్వకూడదని గ్రామపంచాయతీ కార్యదర్శి తెలిపినట్లు సమాచారం .అయినా చర్చి నిర్మించే వ్యక్తి పలుకుబడి ఉపయోగించి ఎలాంటి ఆరోపణలు వచ్చినా నిర్మాణాన్ని కొనసాగిస్తుండగా ఆగ్రహించిన కొంతమంది యువకులు దానిని రాత్రికి రాత్రే నేలమట్టం చేసేందుకు ప్రయత్నించారు. సంఘటన స్థలానికి చేరుకున్న కుకునూరుపల్లి పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకొని రిమాండు కు తరలించారు. దీనిపై స్పందించిన బిజెపి ఎంపీ రఘునందన్ రావు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ప్రభుత్వ స్థలంలో చర్చి నిర్మించడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. గ్రామాలలో చర్చి నిర్మించాలంటే అందరి అభిప్రాయంతో కలెక్టర్ అనుమతితోనే నిర్మించాలనే నిబంధన ఉన్నప్పటికీ నిబంధనలను పాటించకుండా చర్చిని నిర్మిస్తుంటే రెవెన్యూ అధికారులు గానీ పంచాయతీ సిబ్బంది ఏం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

### అక్రమణదారుకే పోలీసుల వంత...

ఎలాంటి అనుమతులు లేకుండా చర్చి నిర్మిస్తూ రెండు మతాల మధ్య చిచ్చులేపిన వ్యక్తికే పోలీసులు మద్దతు తెలుపుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. హైదరాబాద్ కు చెందిన మాజీ పోలీస్ అధికారి చర్చి నిర్మిస్తున్నాడని, అందుకనే ఆ వ్యక్తికే మద్దతు తెలుపుతూ చట్ట వ్యతిరేకతకు పాల్పడుతున్న వ్యక్తిని కాదని అన్యాయాన్ని ఎదిరించిన వారిని అదుపులోకి తీసుకుంటున్నారాని పలువురి ఆరోపణ.

### రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నట్లు...

ప్రభుత్వ స్థలాన్ని అమ్మకూడదు, కొనుగోలు చేయకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా ఖరీదు చేశారని, అందులో చర్చి నిర్మాణం ఏ విధంగా చేపడతారని ఇంత జరుగుతున్నా రెవెన్యూ సిబ్బంది స్థలాన్ని స్వాధీనం చేసుకోకపోవడాన్ని పలు అనుమానాలను రేకెత్తిస్తుంది. చర్చి నిర్మించేవారు మాజీ ఐ పి ఎస్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాన్ని కొనసాగించే వ్యక్తిని కాదని ఆక్రమాలను అడ్డుకున్న వ్యక్తులపై కేసు నమోదు చేయడాన్ని పలువురు ప్రశ్నిస్తున్నారు. అక్రమంగా నిర్మిస్తున్న వ్యక్తి ఐపీఎస్ కు చెందిన వాడని, అలాంటివారు ఏమి చేసినా చెల్లుతుందా ప్రశ్నిస్తున్నారు.

### తహసిల్దార్ వివరణ

పై విషయమై కొండపాక తహసీల్దారు వివరణ కోరగా మా దృష్టికి వచ్చిందని అమ్మిన వ్యక్తికి, కొన్న వ్యక్తికి నోటీసులు జారీ చేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## పిక్లా నాయక్ తాండ లో పాత కక్షలే గొడవల కు కారణం

- మైనర్ బాలుడకు గాయాలు గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి



**చింతలపాలెం,నవంబర్ 1 (మనం న్యూస్) :** చింతల పాలెం మండలం పీక్లా నాయక్ తండ గురువారం రోజు రాత్రి సుమారు 9 గంటల సమయంలో పిక్లా నాయక్ తాండ లో భూక్య రవీందర్, అతని అన్న భూక్య రఘు ఇంటి పైన అజ్మీర చందు, బనావత్ శివ మరి కొంతమందితో కలిసి పాత కక్షలు మనసులో పెట్టుకొని దీపావళి టపాసులు ఇంటిముందు కాలుస్తున్నారు అనే అభియోగంతో రవీందర్ ఇంటిపై దౌర్జన్యంగా దాడి చేసి రవీందర్ ఇంటిలోని కారును, టీవీ, ఏసి, ఫ్రిడ్జ్ మరియు సోఫా, బెడ్ రూమ్ డోర్ అన్నింటిని డ్యామేజ్ చేసినారు . ఇట్టి దాడిలో రవీందర్ వారి నుండి తప్పించుకొని పారిపోయిననాడు. అనంతరం చందు తో పాటు వచ్చిన వ్యక్తులు అందరూ రవీందర్ అన్న అయినా రఘు ఇంటి పై కత్తులు గొడ్డళ్లు కొడవలి కర్రలు కారంపొడి రాళ్లతో దాడి చేసి అట్టి దాడిలో రఘు ని రఘు కుమారులు అయినా గణేష్, సాయి పై దాడి చేసి రఘు ఇంటిలోని టీవీ ని మరియు బైక్ ని డ్యామేజ్ చేసినారు. ఇట్టి దాడిలో పాల్పడిన వ్యక్తులపై భూక్య రఘు ఫిర్యాదు మేరకు సదర్ వ్యక్తులపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు చింతలపాలెం ఎస్సై అంత రెడ్డి తెలిపారు.

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

**జాజిరెడ్డిగూడెం, నవంబర్ 1 (మనం న్యూస్):** ఉపాధ్యాయ వృతి పవిత్రమైందని జాజిరెడ్డిగూడెం ఎంఈవో బాలునాయక్ అన్నారు. శుక్రవారం తిమ్మాపురం ప్రాథమిక పాఠశాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వడ్డె రవీందర్‌రెడ్డి ఉద్యోగ పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమన్నారు. ఎంతో మంది విద్యార్థులను తీర్చిద్దిన గొప్ప వ్యక్తన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు జి. చంద్రారెడ్డి, కె. ప్రభాకర్, ఛైర్మన్ బొడ్డు స్వప్న, రవీల వేణుగోపాల్‌రెడ్డి, సింధు, మౌనిక, సందీప్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మల్లిఖార్జున్, శోభ, విజిత, శేఖర్, సైదులు, నర్సయ్య, కృష్ణయ్య, రవీందర్, రవీందర్, వెంకన్న, శ్రీనివాస్, ఉపేందర్, శేఖర్, మాదవి, అలీ, మహేష్, నాగరాజు, శ్రీనివాస్, ప్రసాద్,అనిత,అనురాధ,అరుణ,పరమేశ్వరి, యశోధ తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డు దర్బార్

- హోంగార్డుల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తాం
- హోంగార్డుల సమస్యలపై ఆరా
- సిద్దిపేట పోలీస్ కమీషనర్ డా. బి. అనురాధ



**సిద్దిపేట, నవంబర్ 1(మనం న్యూస్ ప్రతినిధి):** శాంతిభద్రతల పరిరక్షణలో క్షేత్రస్థాయిలో కీలకంగా వ్యవహరిస్తూ నిత్యం విధి నిర్వహణలో ఉండే హోంగార్డుల సంక్షేమం కోసం తాము ఎల్లప్పుడూ కృషి చేస్తామని సిద్దిపేట పోలీస్ కమీషనర్ డా. బి. అనురాధ తెలిపారు. శుక్రవారం రోజున పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో హెూంగార్డు దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ హోంగార్డు సిబ్బంది సమస్యలు తెలుసుకోవడంతో పాటు వారి సమస్యలపై ఆరా తీసారు, త్వరలోనే హోంగార్డు సిబ్బందికి యూనిఫామ్, అలవెన్స్ అందజేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పోలీస్ శాఖ క్షేత్ర స్థాయిలో పటిష్టంగా ఉండడం, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే సందర్భంలో హోంగార్డుల పాత్ర ఎంతో కీలకంగా ఉందని వారిని అభినందించారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బందితోపాటు హెూంగార్డు సిబ్బంది సేవలు అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరికి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయడం జరుగుతుందని, యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ ఉన్నతాధికారులు సిబ్బంది సంక్షేమం కోసంకార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో పని చేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. హోంగార్డు సిబ్బందికి ఎలాంటి సమస్యలున్నా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, లోలోపల మదనపడకూడదని, వీలైతే సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని భరోసానిచ్చారు. ఎన్నో క్లిష్ట పరిస్థితుల్లోనూ హోంగార్డు సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారని, ఇకపై కూడా అదే స్ఫూర్తిని కొనసాగించాలని మాచించారు. ఈ దర్బార్ లో ఏఆర్ అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్,ఎస్.బి. ఇన్ స్పెక్టర్ కిరన్ రిజర్వ్ ఇన్ స్పెక్టర్ ప్రసాద్, ధరణి కుమార్, ఆర్.ఎస్.ఐ. వాలకృష్ణ, హోంగార్డు అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్వే వివరాలు సమగ్రంగా నమోదు చేయాలి



- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సంపూర్ణ అవగాహన
- అధికారులతో టెలి కాన్ఫరెన్స్
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్, నవంబర్ 1(మనం న్యూస్ ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నవంబరు 6 నుంచి 18 వరకు నిర్వహించనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, రాజకీయ,కుల సర్వే) వివరాలు సమగ్రంగా నమోదు చేయాలని, అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం నుంచి సంబంధిత ఆర్డీఓలు, తహశీల్దారులు, ఎంపీడీఓలకు కలెక్టర్ సామాజిక, ఆర్థిక సర్వే మార్గదర్శకాలపై ప్రత్యేక టెలికాన్ఫరెన్స్ ద్వారా తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే వివరాలు సమగ్రంగా నమోదు చేయాలని, అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. ప్రతి కుటుంబానికి క్రమపద్ధతిలో జాబితా తయారు చేయాల్సి ఉంటుందని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో 1.68 లక్షల కుటుంబాలున్నాయని, 1600 మంది ఎన్యూమరేటర్లతో సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలో ఉన్న వార్డులలో ఏ ఒక్కఇంటిని కూడా విడిచి పెట్టరాదన్నారు. అనంతరం మండల అభివృద్ధి అధికారులతో టెలికాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్రంలోని షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, వెనుకబడిన తరగతులు, ఇతర బలహీన వర్గాల అభివృద్ధి కొరకై వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేయడం కోసం ఈ సర్వే ప్రభుత్వం చేపడుతున్నట్లు, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని మండల అభివృద్ధి అధికారులకు ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నగేష్ , మెదక్ ఆర్డీఓ రమాదేవి, తూప్రాన్ ఆర్డీఓ జైచంద్రారెడ్డి, నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్ రెడ్డి, సంబంధిత తహశీల్దారులు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ సన్నిధిలో జారి పడుతున్నా పట్టించుకోరా...?

**పాపన్నపేట, నవంబర్ 1(మనం న్యూస్):** లక్షలాది భక్తుల ఇలవేల్పుగా నిలిచిన ఏడుపాయల వన దుర్గ మాత ఆలయం ముందు పాకురుపట్టి వారం రోజులు గడిచినా సంబంధిత అధికారులు ఇంకా పట్టించుకోవడం లేదు. దీంతో నిత్యం భక్తులు జారి పడుతూనే ఉన్నారు. వివరాల్లోకి వెళ్తే ఏడుపాయల దుర్గామాత ఆలయం ముందు వరదలు వస్తే పెద్ద ఎత్తున పాకురు పడుతుంది. అయితే వరద తగ్గగానే పని వారిని పెట్టి ఇటికపెలలతో రాసి ఆ పాకురు మొత్తం తొలగించిన తర్వాతే భక్తులకు ఆలయ ప్రవేశం కల్పిస్తారు. ఇది అనాదిగా వస్తున్న ఆనవాయితీ. అయితే ఇటీవల వచ్చిన ఈవో ఇది ఏది పట్టించుకోవడంలేదని భక్తులు ఆరోపిస్తున్నారు. వరద తగ్గి, ఆలయం తెరిచి వారం రోజులు అవుతున్నా కనీసం ఆలయం ముందు పాకూరు తొలగించకపోవడం, భక్తులు అది గమనించక జారి పడుతూనే ఉన్నారు. గత మూడు నాలుగు రోజుల క్రింద సైతం రాజగోపురం వద్ద పలువురు పాకూరులో జారిపడిన విషయాన్ని పత్రికల్లో వచ్చినప్పటికీ ఈఓ కనీసం పట్టించుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే ఈ ఆలయం తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచింది. ఇక్కడికి నిత్యం వేల సంఖ్యలో రాష్ట్ర, రాష్ట్రేతర భక్తులు వస్తుంటారు. ఆదాయం కూడా అంత ఇంత కాదు సంవత్సరానికి 10 కోట్ల పైచిలుకు వస్తుంది. అంత ఆదాయం వచ్చినా ఆలయం ముందే భక్తులు జారిపడుతుండడంగమనార్హం. శుక్రవారం సైతం కొందరు భక్తులు పాకూరులోకి వెళ్లి జారి పడడం కోసమెరుపు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి ఆలయం ముందు పట్టిన పాకురు తొలగించాలని పలువురు భక్తులు కోరుతున్నారు.



## ప్రణాళికబద్ధంగా ఇంటింటి సర్వే నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి, నవంబర్ 1 (మనం న్యూస్ ప్రతినిధి):** సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని శివాజీ నగర్ సంగారెడ్డి మండల పరిధి పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ఏర్పాటును జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్ని ఇండ్లను సందర్శించి వారి కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమగ్ర సర్వే హలో ప్రజలు సహకారం ఎంతో అవసరం అని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కుటుంబ సర్వేలో సామాజిక ఆర్థిక విద్యా ఉద్యోగ రాజకీయ అంశాలను వీక్షించడం జరుగుతుందన్నారు. ఈ సర్వే కోసం ఎన్ని మీటర్లు సూపర్ వైజర్లు బ్లాక్ ల వారీగా ఇళ్లను వివరాలను సిద్ధం చేసుకోవాలని సంగారెడ్డి మున్సిపల్ పార్టీలో అన్ని ఏర్పాట్లు పరిశీలించాలని, అవసరమైన చర్యలుతీసుకొని మున్సిపల్ కమిషనర్ను కలెక్టర్ ఆదేశించారు. సర్వే కోసం అవసరమైన ఇంటింటి జాబితా ఫారాలు స్టిక్కర్లు కలెక్టరేట్ ద్వారా తీసుకోవాలన్నారు. ఇంటింటి జాబితా ప్రక్రియ ఎనిమినేటర్ సూపర్వైజర్ ప్రారంభించేలా చూడాలని తహసీల్దార్లకు మున్సిపల్ కమిషనర్లు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఇంటికి ఎలిమినేటర్లు వెళ్లి నిర్చిత ప్రొఫార్మా లో సర్వే వివరాలు నమోదు చేయాలని సర్వే పూర్తి అయిన ఇంటింటికి స్టిక్కర్లు అతికించాలని, ఇంటింటి జాబితా ఫారంలో అన్ని ప్రశ్నలకు నమోదు చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ ఇరిగిపల్లి ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల విద్యార్థుల నమోదు తక్కువ ఉండటం చూసి ఉపాధ్యాయులకు కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు నమోదు చేయించుకుని ఉపాధ్యాయ సిబ్బంది మరింత కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, మండల ప్రత్యేక అధికారి కాసిం బేగ్, తహసిల్దార్ దేవదాసు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహన్ తదితరులు శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి రైతన్న ఆగమాగం



**నిజాంపేట, నవంబర్ 1(మనం న్యూస్):** మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో రెండు గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా అతి భారీ వర్షం కురవడంతో వరి ధాన్యం ఆరబెట్టిన రైతులు ఆగమాగం అవుతూ వర్షం వరదలకు ధాన్యం కొట్టుకపోవటం వల్ల లబోదిబోమంటున్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసి వారం రోజులు గడుస్తున్నా వరి ధాన్యాన్ని కాంటా చేయకపోవడంతో ఎండిన వడ్లు కూడా తడవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసలే వర్షానికి ముందు వరికోసి ధాన్యం ఎండకు ఆరబెట్టుకొని కాంట వేసే సమయంలో అకాల వర్షం వల్ల మళ్ళీ రైతుకు తీరని బాధనే మిగిలిందని వారు అంటున్నారు. ఎండిన వడ్లు వెంటవెంటనే తరలిస్తే ఇంత నష్టం జరిగేది కాదని రైతులు వాపోతున్నారు. రాబోయే రోజులలో ఎండిన వడ్లను తొందరగా కాంటచేసి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించా లని రైతులు వేడుకుంటున్నారు.

## జాతి ఐక్యతకు పటేల్ కృషి

- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్, నవంబర్ 1(మనం న్యూస్ ప్రతినిధి):** జాతి ఐక్యతకు, సార్వభౌమత్వానికి కట్టుబడిన వ్యక్తి వల్లభాయ్ పటేల్ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ వల్లబాయ్ పటేల్ జన్మదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం జాతీయ ఐక్యత దినోత్సవంగా వేడుకలుగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత జాతి ఐక్యత కోసం చేసిన కృషిని కొనియాడారు. భారతదేశ సంస్కృతి, భాషలు, జీవన విధానాలు భిన్నమైనప్పటికీ అందరం ఒక్కటేనని, మన దేశ సార్వభౌమత్వానికి కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది దేశ ఐక్యత, సార్వభౌమత్వానికి కట్టుబడి ఉండే ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని సర్దార్ పటేల్ జ్ఞాపకాలను స్మరించుకున్నారు.

# ప్రలోభాలకు లోనై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

- హోంగార్డుల సంక్షేమానికి ఎల్లావేళలా కృషి చేస్తాం
- రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్




**గోదావరిఖని,నవంబర్ 1(మనం న్యూస్) :** హోంగార్డులు ప్రలోబాలకు లోనై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ అన్నారు. గురువారం కమీషనరేట్ పరిధిలోని హోం గార్డ్ సిబ్బందితో నిర్వహించిన దర్బార్ కు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ హాజరై, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకోన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది ఎవరైనా సమస్యలు ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పోలీస్ శాఖ ఉన్నతాధికారులు సిబ్బంది కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి,మంచిర్యాల జోన్ లలో 494 మంది హోం గార్డులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. పోలీసు శాఖలో అంతర్గత భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో పోలీసు సిబ్బందితో పాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహించారని, ఇక ముందు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ఆకాంక్షించారు.పోలీస్ శాఖలో పని చేస్తున్నప్పుడు సర్వీస్ నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించరాదని, డ్యూటీలో ఉన్న,ఆఫ్ డ్యూటీలో ఉన్న పోలీస్ శాఖ ప్రతిష్టను భంగపరిచే విధంగా ప్రవర్తించరాదని, అందరూ క్రమశిక్షణతో పనిచేయా లని సూచించారు. కొంత మంది వారి స్వ లాభం కోసం మిమ్మల్ని ప్రలోబాలకు గురి చేస్తే యూనిఫాం సర్వీస్లో ఉండి నిరసనలు చేయవద్దని క్రమశిక్షణ కలిగి పోలీస్ శాఖలో పనిచేస్తూ నిబంధనలు అతిక్రమిస్తే భవిష్య త్తులో ఎదురయ్యే ఇబ్బందుల ను వివరించా రు. మీమీ సమస్యలు ఏమైనా ఉంటే వారి అధికారులకు, ఎసిపిలకు,డిసిపిలకు లేదా సిపి కార్యాలయంకు నేరుగా వచ్చి తెలపాల న్నసరు.పోలీస్ శాఖకు మచ్చ తెచ్చే విధంగా వ్యవహరించకూడదనికోరారు. ఈ కార్య క్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర రావు, గోదా వరిఖని ఏసిపి ఎం రమేష్ , ట్రా ఫిక్ ఏసి పి నరసింహులు, ఎ ఆర్ ఏసీ పీలు ప్రతాప్, సుందర్ రావు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనారెడ్డి, పిసిఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్,శ్రీధర్, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్, ఆర్ఐ మల్లేశం, సంపత్, ఎస్ఐ లు, సిబ్బంది, హోం గారడ్స్ పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కూతురికి ఎంబీబీఎస్ సీటు

- శుభాకాంక్షలు తెలిపిన కేంద్రమంత్రి బండి సంజయ్



**కరీంనగర్ టౌన్, నవంబర్ 01 (మనం న్యూస్):** ఆటో డ్రైవర్,కరీంనగర్ ఆటో కార్మిక సంక్షేమ సంఘం కోశాధికారి కొడముంజ తిరుపతి కుమార్తె కొడముంజా మానస్విక ఇటీవల వెలువడిన నీట్ ఫలితాలలో విజయం సాధించి జగిత్యాల జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల లో సీటు సాధించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారు ను మర్యాద పూర్వకంగా విద్యార్థి, తల్లిదండ్రులు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భవిష్యత్తు లో చదువుకొనేందుకు అండగా ఉంటానని చెప్పార. అలాగే చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభక్క శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆటో కార్మిక సంక్షేమ సంఘం నాయకులు పోతు చంద్ర శేఖర్, బోటుక ఐలేష్, ఈరవేని కుమార్ తదితరుల పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

- ఘనంగా నివాళులు అర్పించిన పార్టీ శ్రేణులు



**తిమ్మాపూర్, నవంబర్ 1 (మనం న్యూస్):** తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో భారతదేశం మొదటి మహిళ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వృద్ధులు, అనాథలకు పండ్లు,స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణా రెడ్డి మాట్లాడుతూ ఇందిరా గాంధీ ప్రధాన మంత్రిగా వున్నా రోజులలో దేశంలో అనేక సంక్షేమ, అభివృద్ధి పనులు, ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశ అభివృద్ధికి కృషిచేసి, మహిళమనులకు ఆదర్శొగా నిలిచారని, అలాగే కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ఆమె కృషి అనితర సాధ్యం అని కొనియాడారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొరపల్లి రమణారెడ్డి, సీనియర్ నాయకులు తుమ్మనపల్లి శ్రీని వాస రావు, కొత్త తిరుపతిరెడ్డి, కొండలరావు, చింతల లక్ష్మారెడ్డి, మామిడి అనిల్ తో పాటు మాజీ సర్పంచు లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు రైసింగ్ అకాడమీ క్రీడాకారిణి జిగీష ఎంపిక




**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 01 (మనం న్యూస్) :** రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలకు సిరిసిల్ల జిల్లాలోని రైసింగ్ స్పోర్ట్స్ అకా డమీ క్రీడాకారిణి కే.జిగిష ఎంపికైంది. 29న కరీంనగర్ హ్యాండ్ బాల్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి సబ్ జూనియర్ గరల్స్ హ్యాండ్ బాల్ పోటీలు కొత్తపల్లిలోని అకాడమీక్ హైట్స్ పబ్లిక్ స్కూల్లో నిర్వహించగా అత్యంత ప్రతిభ కనబరిచిన జిగిష రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైంది. రాజన్న సిరిసిల్లలో శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న కే.జిగిష ఉదయం, సాయంత్రం వేళలో రైసింగ్ అకాడమీలో హ్యాండ్ బాల్ శిక్షణ పొందుతూ కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి సబ్ జూనియర్ గర్ల్స్ హ్యాండ్ బాల్ పోటీలో ప్ర తిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందని, నవంబర్ 02 నుండి 4 వరకు ఆసిఫాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో జిగిష పాల్గొంటుందని అకాడమీ హ్యాండ్ బాల్ కోచ్ కృష్ణ హరి తెలిపారు. శ్రీ కృష్ణ వేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ పల్లె రాజు రెడ్డి మాటాడుతూ క్రీడలు పిల్లల జీవితాలలో ప్రాధాన పాత్ర పోషిస్తా యని, పిల్లలకి ప్లేగ్రౌండ్కు అలవాటు చేయడం ఎంతో మంచిదని, ఆరోగ్యకరంగా పిల్లలు ఎదగాలంటే పిల్లలకు క్రీడలను అలవాటు చేయాలని అన్నారు.పిల్లలు మానసి కంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఎదిగేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ పీఈటిలు బాబు, నవీన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**రామకృష్ణాపూర్, నవంబర్ 1 (మనం న్యూస్):** ఇటీవల అనారోగ్యంతో మరణించిన పట్టణానికి చెందిన పాత్రికేయుడు పూర్ణానంద్ కుమార్ సింగ్ కూతురు,కొడుకు చదువుల నిమిత్తం సింగరేణి హై స్కూల్ 1991-92 బ్యాచ్ మిత్రులు ఒక లక్ష నలభైవేల రూపాయలను కుమార్ సింగ్ కుటుంబ సభ్యులకు సహాయంగా గురుదాస్ చేతుల మీదుగా అందజేశారు.

# ఎమ్మెల్సీ బరిలో ఉపాధ్యాయ సంఘం నేత




- గెలిపిస్తే పట్టభద్రులకు ఉపాధ్యాయులకు న్యాయం చేస్తా
- 15 ఏళ్లుగా ఉపాధ్యాయ సంఘానికి సేవలు
- ఎమ్మెల్సీ బరిలో సంకినేని మధుసూదన్ రావు

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 1 (మనం న్యూస్ ):** రెండున్నర దశాబ్దాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థులకు పాఠాలు చెప్పి, మరోవైపు ఎస్ జి టి యూ సంఘాన్ని 33 జిల్లాలో 40 వేల సభ్యులతో పటిష్టంగా నిర్మించి 15 సంవత్సరాలుగా సంఘం శ్రేయస్సుకై అహర్నిశలు కృషి చేస్తూ సంఘ సమస్యలను పరిష్కరిస్తూ నేడు పట్టబద్దుల ఎమ్మెల్సీ బరిలో నిలిచేందుకు సంసిద్ధమవుతున్న మధుసూదన్ రావు రానున్న పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సంసిద్ధమౌతున్నారు.సంకినేని మధుసూదన్ రావు స్వగ్రామం సిరిసిల్ల జిల్లా కొలనూరు.తల్లి రమాదేవి తండ్రి రామకిషన్ రావుకి మొదటి సంతానం. విద్యార్థి దశ నుండే రాజకీయాలపై మక్కువతో డిగ్రీ చదివే సమయంలోనే కోనరావుపేట మండలానికి టిడిపి మండల జనరల్ సెక్రెటరీగా పనిచేశారు.అనంతరం సిరిసిల్లలోని సాహితీ విద్యాసంస్థ నందు ప్రధానోపాధ్యాయులుగా ఎనిమిదేళ్లపాటు పని చేశారు.అనంతరం 1996లో ఉపాధ్యాయునిగా నియామకమయ్యారు, ఐదేళ్లపాటు సిరిసిల్ల రాజీవ్ నగర్ లో పనిచేసి, తరువాత కరీంనగర్ కి బదిలీ అయ్యాక కరీంనగర్ లో స్థిరపడ్డారు.ఉపాధ్యాయునిగా పనిచేస్తూనే ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేయాలని నిర్ణయించుకొని తోటి ఉపాధ్యాయులతో అనేక చర్చలు జరిపి 2008 సంవత్సరంలో ఎస్జిటియు యూనియన్ని ప్రార ంభించారు. 20 రోజుల్లోనే మండల కమిటీలు జిల్లా కమిటీలు అదేవిధంగా రాష్ట్ర కమి టీలు ఏర్పాటు చేసి ఆ సంఘానికి మొదటి రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. అనునిత్యం ఎస్ జి టి ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఇలా అనేక విజయాలు సమస్యలపై పోరాడే వ్యక్తిత్వం చిన్నప్పటి నుండే ఉన్నాయి, ఎస్ జి టి గా పనిచేస్తున్న క్రమంలో స్కూల్ అసిస్టెంట్ పోస్టు ప్రమో షన్ రాగా సంఘం కోసం దూరం అవ్వాల్సిన పరిస్థితి వస్తుందని నిస్వార్థంగా ఆ ప్రమోషన్ ని తిరస్కరించి ఉపాధ్యాయ సమస్యల కోసం పదవి త్యాగం చేసి ఇప్పటికి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉపాధ్యాయుల కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న నాలుగు ఉమ్మడి జిల్లాలో ఎస్ జి టి యు యూనియన్ పటిష్టం చేస్తూ , ఎక్కడికక్కడ సమావేశాలు ప్రచారాలు అలాగే ఓటర్ నమోదు ప్రక్రియ చురుకుగా చేపిస్తూ పట్టభద్రుల ఎమ్మెల్సీగా మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల్లో చాప క్రింద నీరుల దూసుకుపో తున్నారు. గెలుపొందిన వెంటనే నిరుద్యోగుల సమస్యలపై అనునిత్యం పోరాటం చేసి ఉద్యోగ నియామకాలకు కృషి చేయడానికి అహర్నిశలు కృషి చేస్తానని మధుసూదన్ రావు తెలిపారు. అలాగే ఉపాధ్యాయుల సమస్యల్ని ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల్ని మెరుగుపరచడానికి, తరగతికి 20 మందికి ఒక ఉపాధ్యాయుని నియామకం చేపట్టాలని,ప్రధానంగా టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్జిటి ఉపాధ్యాయులకు ఓటు హక్కు లేకపోవడం గమనార్హం. దీనికై ప్రభుత్వంతో మాట్లాడి ఎస్జిటిలకి ఓటు హక్కు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. చాలా మంది నిరుద్యోగులు ఉద్యోగాలు రాక నిరుత్సాహంలో ఉన్నారని వారికోసం ప్రభు త్వంతో పోరాడి ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఇప్పటికే పలువురు బలమైన అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్న తరుణంలో తను ఆర్థికంగా లేకపోయినా తన సంఘం ప్రోద్బలం, సేవాదృక్పతంతోనే ఎంతవరకు కృతకృత్యులౌతారో రాబో యే పట్టభద్రుల ఎన్నికల్లో పట్టభద్రులు వేసే ఓటు కోసం వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించాలి



**రామకృష్ణాపూర్, నవంబర్ 1 (మనం న్యూస్):** మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి లో స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించి సమ స్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఆస్పత్రి లో పర్మనెంట్ పిల్లల డాక్టర్,ఇతర స్పెషలిస్ట్ డాక్టర్లను,ల్యాబ్ టెక్నీషియన ను,పర్మనెంట్ ఫార్మసిస్టులను నియమించాలని,గర్భిణీ స్త్రీల కోసం స్కానింగ్ మిషన్ ఏర్పాటు చేయాలని, ఏరియా ఆసుపత్రి, డిస్పెన్సరీలలో పనిచేస్తున్న వార్డ్ బాయ్ లకు యూనిఫామ్ క్లాత్ ఇవ్వాలని సిఐటియు బ్రాంచ్ అధ్యక్షులు సాంబార్ వెంకట స్వామి,కా ర్యదర్శి అల్లి రాజేందర్ డిమాండ్ చేశారు.

# ఇందిరాగాంధీ స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం

- వేములవాడ రూరల్ మండలం అధ్యక్షుడు శ్రీనివాస్

**వేములవాడ రూరల్, నవంబర్ 1( మనం న్యూస్ ):** వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు రూరల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. తన ప్రతి రక్తపు బొట్టు దేశ ప్రతిష్టకు తోడ్పడుతుందని చెప్పిన మహనీయురాలు ఇందిరాగాంధీ అని ఆయన కొనియాడారు. అలాగే ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం గౌడ్, రూరల్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రోడ్డి రాజు,బండ శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్లు సామ తిరుపతి, సోయినేని కర్ణాకర్, మాజీ ఎంపీటీసీ బొడ్డు రాములు,గోవర్ధన్ రెడ్డి, దోమల ప్రవీణ్ కుమార్,జోగిని తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# బీసీల లెక్క తేల్చేందుకే సర్వే




- బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 1 (మనం న్యూస్ ):** రాష్ట్ర జనాభాలో బీసీల లెక్క తేల్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి, సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తుందని బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారు చేసే విషయమై వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్ లోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉమ్మడి జిల్లా స్థాయిలో బహిరంగ విచారణ చేపట్టారు.బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మితో కలిసి నాలుగు జిల్లాల నుంచి తరలివచ్చిన బీసీ సంఘాల నాయకులు, కులస్తుల అభిప్రాయాలు తెలుసుకొని విజ్ఞప్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడారు. తమకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థికంగా అండగా నిలవాలని కోరారు. రాజకీయంగా వెనుకబడి ఉన్నామని తమ పిల్లలకు ఉన్నత చదువులు చెప్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.తాము వెనుకబడ్డామని.. వేరే కులంలో చేర్చాలని విన్నవించారు.బీసీ మహిళా రిజర్వేషన్లు కూడా కల్పించాలని కోరారు. నాలుగు జిల్లాల వారీగా వచ్చిన అర్జీలను స్వీకరించారు. తమకు వచ్చిన అర్జీలను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని సభ్యులు పేర్కొన్నారు.అర్జీలు అందించేందుకు వచ్చిన కుల సంఘాల నాయకులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా హెల్ప్ డెస్క్ , రిజిస్ట్రేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, పెద్దపల్లి కలెక్టర్ శ్రీ కోయ హర్ష, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో బీసీ కమిషన్ బృందం ప్రజాభిప్రాయ సేకరణ



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 1 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాపై ఆయా రాజకీ య పార్టీలు, సంఘాలు, ప్రజల నుండి అభ్యర్థనలు స్వీకరించేందుకు వీలు గా తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ నేతృత్వంలోని సభ్యుల బృందం శుక్రవారం కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ జరిపింది. కమిషన్ విధివిధానాల గురించి చైర్మన్ క్లుప్తంగా వివరించారు. అనంతరం ఆయా పార్టీలు, వివిధ సంఘాల నాయకులు, ప్రజల నుండి కమిషన్ రాతపూర్వకంగా విజ్ఞాపనలను స్వీకరించింది. బహిరంగ విచారణ ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. అంతకుముందు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి చేరుకున్న కమిషన్ బృందానికి కలెక్టర్ పమేలా సత్పతి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.

## పొట్టి శ్రీరాములు పేరు తొలగింపు సరికాదు

- బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి

**కరీంనగర్ టౌన్, నవంబర్ 1(మనం న్యూస్):** తెలుగు విశ్వవి ద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తొలగింపు సమంజసం కాద ని బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మ బలిదానం గావించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించి తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని కాపాడిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరా ములు అని కొనియాడారు. దేశం గర్వించదగ్గ నాయకుడని, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యుడని వివరించారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో పేరు మార్పుకు ఆమోదం తెలపడం పట్ల మన రాష్ట్రంలోనే కాక వేరే రాష్ట్రాలలో ఉన్న ఆర్యవై శ్యులతో పాటు తెలుగు బాషాభిమానులు తీవ్రంగా ఖండిస్తున్నారని తెలిపారు. అలాగే తొలగించి న పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని పున: ప్రతిష్ఠించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సురవరం ప్రతాప్ రెడ్డి తెలంగాణకు అందించిన సేవలు చిరస్మరణీయ ని, అతడి పేరు కోసం శ్రీ రాముడు పేరును తొలగించడం సరికా దని కోరారు. కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కన్న కృష్ణ, ప్రధాన కార్య దర్శి కొమురవెల్లి వెంకటేశం, కోశాధికారి పడ కంటి శ్రీనివాస్, మీడియా కమిటీ చైర్మన్ చిట్టుమల్ల మహేందర్, వివాహ పరిచయ వేదిక కమిటీ చైర్మన్ రాచమల్ల భద్రయ్య, సాంస్కృతిక కమిటీ ఛైర్మన్ గోగుల ప్రసాద్, వాణిజ్య సెల్ కమిటీ చైర్మన్ దేవిశెట్టి రమేష్, జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు జిడిగే సాయికృష్ణ, పొట్టి శ్రీ రాములు, ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల రామేశం పాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల సమగ్ర వివరాలను పర్యవేక్షణ బృందం అధికారులకు అందించాలి

- కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జనగామ, నవంబర్ 1(మనం బ్యూరో):** జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల పనితీరును పర్యవేక్షణ బృందం సందర్శించి పరిశీలిస్తున్నందున సంబంధిత అధికారులు సమగ్ర వివరాలను అందించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అభివృద్ధి పరిశీలించేందుకు కేరళ రాష్ట్రం తిరువనంతపురంలోని డైరెక్టర్, సెంటర్ ఫర్ రూరల్ మేనేజ్మెంట్,అండ్ డెవలప్మెంట్, నుండి వచ్చిన జాతీయ స్థాయి మోనిటరింగ్(ఎన్ఎల్ఎం) బృంద సభ్యులు జుబేద్ కివీస్, జన్సి లారెన్స్ జిల్లాలోని సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయస్థాయి పర్యవేక్షణ బృందం 2024, నవంబర్ 1వ తేదీ నుండి 8 వ తేదీ వరకు జిల్లాలో పర్యటించి సుమారు 12 కేంద్ర అభివృద్ధి పథకాల పనితీరును పరిశీలించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని జనగామ జిల్లాలో చేపడుతున్న గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలను నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని సెంటర్ ఫర్ రూరల్ మేనేజ్మెంట్ అండ్ డెవలప్మెంట్ (సీఆర్ఎం) తిరువనంతపురం, కేరళ డైరెక్టర్ ను ఆదేశించి ఉన్నారని, అందుకుగాను కేంద్ర బృందం జిల్లాలో పర్యటించ నున్నదన్నారు. జిల్లాలో 4 మండలాలైన జనగామ, దేవరుప్పుల, స్టేషన్ ఘన్పూర్, కొడకండ్ల మండలాలలో ఒక్కొక్క మండలంలో ఐదు గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని 20 గ్రామ పంచాయతీ లలో 10 గ్రామపంచాయతీ లను తప్పక సందర్శించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, దీన దయాళ్ అంత్యోదయ యోజన, ఆసరా పెన్షన్లు, ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన పథకం కింద వాటర్ షెడ్లు, చెక్ డ్యామ్లు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద పంచాయతీరాజ్ శాఖ రహదారులు, డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మోడరైజేషన్ క్రింద చేపట్టిన అభివృద్ధి పథకాలను పర్యవేక్షిస్తున్నందున సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణలో చేపడుతున్నందున సహకరించాలన్నారు.ఈ సమావేశంలో జడ్పి డిప్యూటీ సి.ఈ.ఓ. సరిత, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారులు శ్రీనివాస్, చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, తదితరులు పాల్గొన్నారు.



## మెస్ చార్జీలు పెంచడంపై హర్షం వ్యక్తం



**రంగారెడ్డి, నవంబర్ 1 (మనం న్యూస్) :** రాష్ట్రంలోని హాస్టళ్ళ, గురుకుల పాఠశాల విద్యార్థుల మెస్ చార్జీలను పెంచినందుకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపా ధ్యక్షుడు గుజ్జ సత్యం హర్షం వ్యక్తం చేసారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లకు కృతజతలు తెలిపారు.శుక్రవారం మీడియా సమావేశం లో మాట్లా డుతూ ఈ పెంపుదల గురుకులాలు, హాస్టళ్ళలో చదువుకొనే 8 లక్షల 50వేల మంది విద్యార్థులకు ఈ పెంపుదల ప్రయో జనం చేకూర్చుతుందన్నారు. కాలేజీ హాస్టళ్ళకు 1500 నుండి 2100, గురుకుల హాస్టళ్ళలో 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు 950 నుండి 1330, 8వ తరగతి నుండి 10వ తరగతి కి 1100 నుండి 1540 పెంచారు. అదే విధంగా కాస్మోటిక్ చార్జీలు పెంపుదల పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేసారు. మంచి మెనూ తయారు చేసి పౌష్టిక ఆహారం పెట్టాలన్నా రు.రాష్ట్రంలో 295 బీసీ కాలేజీ హాస్టళ్లకు, 321 బీసీ గురుకుల పాఠశాలలకు ఒకదానికి కూడా సొంత భవనాలు లేవు అని వెంటనే సొంత భవనాలు నిర్మించాలని కోరారు.ఈ కార్యక్ర మంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చౌటుపల్లి సురేష్ మురళి కృష్ణ , పండరినాథ్, సూర్యనారాయణ జానయ్య, పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక, ఆర్థిక సర్వేపై శిక్షణ



**తిరుమలగిరి/పెన్పహాడ్, నవంబర్ 1(మనం న్యూస్):** సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేపై తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ కార్యక్రమానికి తహసిల్దార్ హరి ప్రసాద్, ఎంపీడీవో లాజర్, ఎంపీవో భీంసింగ్ అందరూ పంచాయతీ కార్యదర్శులు, ఎన్యూమరేటర్స్ డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సూపర్వైజర్లు, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు. ఆనంతరం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను తిరుమలగిరి మున్సిపాలిటి పరిధిలోని మాలిపురం లోని 7వ వార్డులో నిర్వహించారు. ఈసర్వేను రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ వేణుమాధవ్రావు పరిశీలించారు. ఈ సర్వేను రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ వేణుమాదవ్ పరిశీలించారు. ఆయన వెంట తహసిల్దార్ హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్ బుచ్చిబాబు, డిప్యూటి తహసిల్దార్ జాన్ మహ హ్మద్, ఎంపీఎస్ఓ ఎన్యూమారెటర్లు, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

**పెన్పహాడ్....**

మండలంలోని గ్రామాల్లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ఇంఛార్జి తహసిల్దార్ ధరావత్ లాలునాయక్, ఎంపీడీవో జంజనాల వెంకటేశ్వర్రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేధికలో సర్వే నిర్వహించనున్న ఎన్యుమరేటర్లకు సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి సర్వే ఇంటింటి స్టిక్కర్లను అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 6వ తేది నుండి ప్రారంభమయ్యే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు మండల వ్యాప్తంగా 98బ్లాకు గుర్తించడం జరిగిందని దానిలో బాగంగా 150నుండి 170 వరకు గృహాలు ఒక బ్లాకుగా నిర్ణయించి ఒక్కో ఎన్యుమరేటర్ ఒకరోజు పది గృహాల చొప్పున 15రోజు సర్వే చేయాల్సి ఉంటుందని తెలిపారు. 2011 జనాభా గణన నమూనా ప్రకారం సర్వే నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమం మూడో తేది వరకు పూర్తవుతుందని తెలిపారు. 4,5 తేదీలలో గృహాల పూర్తి వివరాలు అదేవిధంగా స్టాప్ నియామకం పూర్తి చేస్తామని తెలిపారు. ఆరో తేది నుండి 18వ తేది వరకు కుటుంబ సమగ్ర సర్వే పూర్తి చేసి 19 నుండి 27వ తేది వరకు డేటా ఎంట్రీ చేపడతామని అన్నారు. మండల స్థాయి అధికారులు, సూపర్వైజర్లు ఈసర్వేను పర్యవేక్షిస్తారని తెఇపారు. ఈకార్యక్రమంలో ఎంఈవో నకిరేకంటి రవి, ఎంపీవో సంజీవయ్య, ఏపీఎం అంజయ్నాయక్, ఏపీవో రవి, ఏఈలు లింగయ్య, శ్రీనివాస్, కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### టీటీడి ఛైర్మన్కు శుభాకాంక్షలు

**తెలిపిన రేఖ చారిటబుల్**

**జాజిరెడ్డిగూడెం, నవంబర్ 1 (మనం న్యూస్):** టీటీడీ ఛైర్మన్గా బీఆర్నాయుడు ఇటీవల బాధ్యతలు స్వీకరించించడంతో రేఖ చారిటబుల్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ రేఖ బోయపల్లి మార్యద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రముఖ సామాజిక, వ్యాపార వేత్త, టీవీ-5 ఛైర్మన్ను టీటీడీ ఛైర్మన్గా నియమించడం అభినందనీయమన్నారు.

# విభజన రాజకీయాలతో లబ్ధి పొందే ప్రయత్నం

- గోనెల కుమారస్వామి

**రంగారెడ్డి,నవంబర్ 01(మనం న్యూస్) :** రాజకీయ పార్టీలు విభజన రాజకీయాలతో లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నాయని ముదిరాజ్ సంక్షేమ సమితి రాష్ట్ర కార్యదర్శి గోనెల కుమారస్వామి ఆరోపించారు. కుల గణన డిమాండ్లు, సమగ్ర ఇంటింటి సర్వే నేపథ్యంలో ఆయన కుల విభజనపై స్పందించారు. ప్రధానంగా బీసీలను రాజకీయ పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్న తీరును తప్పుబట్టారు. వెనుకబడిన వర్గాల పేరిట 1953 కాకా కేల్కర్ కమిషన్ మొదలుకొని నేటి వరకు రాజకీయాలే జరుగుతున్నాయని విమర్శించారు. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన కులాలను గుర్తించేందుకు జనవరి 1, 1979 మండల్ కమిషన్ ఏర్పాటైందన్నారు. డిసెంబర్ 31, 1980లో నాటి రాష్ట్రపతి ఎన్.ఎస్.రెడ్డికి కమిషన్ తమ రిపోర్టును అందించిందని గుర్తు చేశారు. బీసీలకు 27శాతం రిజర్వేషన్లను కల్పించాలని మండల్ కమిషన్ సిఫారసు చేసిందన్నారు. అయితే అది ఆచరణలోకి రావడానికి మాత్రం 1993 వరకు వేచి చూడాల్సి వచ్చిందన్నారు. విద్యా సంస్థల్లో రిజర్వేషన్ల కోసం బీసీలు 2006 వరకు వేచి చూడాల్సి వచ్చిందన్నారు. నేటికి కూడా చాలా వరకు విద్యా సంస్థల్లో బీసీలకు బోధన పోస్టింగుల్లో రిజర్వేషన్ నామ మాత్రంగానే ఉందని అభిప్రాయపడ్డారు. బీసీల్లో ఐక్యత లేకుండా వారిని ఏ, బీ, సీ, డీ వర్గాలు విభజించారన్నారు. దాని వల్ల బీసీలకు న్యాయం జరగడం లేదన్నారు. నిజంగా న్యాయం జరిగి ఉంటే నేడు కుల సంఘాల పోరాటాలు అవసరం పడేవి కాదన్నారు. నేటికి కూడా బీసీల పేరిట రాజకీయాలు చేసే పార్టీలు బీసీలను కులాల పేరుతో ఏకం కాకుండా జాగ్రత్త పడుతున్నాయన్నారు. తద్వారా బీసీలను వర్గాలుగా విభజించి ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయన్నారు. నేటికి కూడా ఫీజు రియంబర్స్మెంట్లు, స్కాలర్షిప్ల కోసం బీసీ విద్యార్థులు రోడ్డుకు ఎక్కే పరిస్థితి ఉందన్నారు. కుల గణన పేరుతో నేడు నాటకాలాడుతున్న వారు స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు బీసీల కోసం ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. బీసీలను పేద రికంలో ఉంచుతూ వారి సమస్యలను పరిష్కరించ కుండా ఆ మంటతో చలి కాచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ స్వ రాష్ట్రం ఏర్పడిన తరువాత కులానికో భవనం, కులానికో పథకం పేరుతో అన్ని బీసీ కులా ల వారిని మభ్యపెట్టి మా య చేశారన్నారు. బీసీ డిక్లరేషన్ పేరుతో అధికారంలో కి వచ్చిన పార్టీ అసలు ఆ డిక్లరేషన్ ఊసెత్తే పాపాన పోవట్లేదన్నారు. బీసీలు కులాలకు అతీతంగా ఏకమైతేనే న్యాయం జరుగుతుందని, నా కులం వరకే అనుకుంటే మొదటికే మోసం వస్తు ందన్నారు. ఏకమైతే ఎదుగుతామని, విడిపోతే అణగదొక్క బడతామన్నారు. రాజకీయ నాయకుల మాటలను కాదు చేతలను గమనించాలని బీసీ వర్గాల ప్రజలందరికి విన్న వించారు. రాజకీయ చద రంగంలో పావులుగా మారి ఇప్పటికే కుల వృత్తిని ఇతరుల చేతు ల్లోకి పంపామన్నారు. కుల పోరాటాల పేరుతో బీసీలకు బీసీలే శత్రువులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తామెవరికీ వ్యతిరేకం కాదని, కానీ తమకు న్యాయంగా దక్కా ల్సిన అవకాశాల కోసం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా రాజకీయ పార్టీ లు బీసీలను విభజించి తమ పబ్బం గడుపుకునే ప్రయత్నం మానుకోవాలని గోనెల కుమా రస్వామి హితవు పలికారు.



# వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు తక్షణమే ఇవ్వాలి



- రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.బాల మల్లేష్

**చేవెళ్ల,నవంబర్ 01(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ . 21వేలు అందిస్తామని ప్రభుత్వమిచ్చిన హామీని తక్షమే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఎం బాల మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా శుక్రవారం చేవెళ్ల అంబేద్కర్ భవనంలో జె .అంజయ్య అధ్యక్షతన జరిగిన ప్రజా సమస్యలు పరిష్కార మార్గాలు అనే అంశంపై సెమినార్ కు ఎన్. బాల మల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాలకు చెందిన వ్యవసాయ కూలీల అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి రూ.12వేలు అందిస్తామని హామీ ఇచ్చారు హామీని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు . భారతదేశంలో జాతీయ ఉపాధి పథకం ప్రధాని మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ ఎత్తివేయడానికి కుట్రలు పన్నుతుందని విమర్శించారు. ఉపాధి పని చేస్తున్న కేంద్రాలలో వ్యవసాయ కూలీలకు రెండు సార్లు మాస్టర్ వేసుకొని ఫోటోలు తీయడం సరైన పద్ధతి కాదు అని మండిపడ్డారు . ఎండ నక వాననక పనులు చేస్తున్న కూలీలకు కూలి డబ్బులు సరిగ్గా రాకపోవడంతో వారు మనోధైర్యం కోల్పోతున్నారని పేర్కొన్నారు. పేదల ఆర్థిక పరిస్థితులు రోజురోజుకు దిగజారుతున్నాయని ఆదాని,అంబానీ ఆస్తులు రోజు వేల కోట్లకు పెరుగుతున్నాయని దానికి కారణం మోదీ ప్రభుత్వ పాలసీ అని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షులు కాంతయ్య మాట్లాడుతూ డిసెంబర్ 7, 8 తేదీలలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి సమావేశాలు శంషాబాద్లో నిర్వహిస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా 200 మంది ప్రతినిధులు హాజరవుతారని దాని జయప్రదం చేయాలని ఆయన తెలియజేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ... ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండాలు పాతి భూ పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి వ్యాకాస జిల్లా అధ్యక్షులు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జ్ బీమ్ భరత్ ప్రసంగించారు. వ్యాకాస జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కె .రామస్వామి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ప్రబులింగం, రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగిరెడ్డి, సిపిఐ నియోజకవర్గంలో మండల కార్యదర్శులు సత్తిరెడ్డి, జంగయ్య , సుధీర్ మహిళా నాయకురాలు మంజుల, స్వరూప, నాయకులు మధు, రఘురాం పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐటియూసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చేవెళ్ల,నవంబర్ 01(మనం న్యూస్) :** అఖిల భారత ట్రేడ్ కాంగ్రెస్ యూనియన్ 105 వ అవిర్భావ వేడుకలు గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి హాజరై ఏఐటియూసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 1920 లో మొదటి మహాసభతో ప్రజల సమస్యలను పరిష్కరించేందు కు ఏర్పడిన ఏఐటీయూసీ నేటికి 105 వ ఆవిర్భావ వేడుకలను జరుపుకొందన్నారు. ఆనాడు లాలాలజపతి రాయి అధ్యక్షతన జరిగిన మొదటి మహాసభకు ఎందరో స్వాతంత్ర పోరాట యోధులు తమ సందేశాన్ని పంపారన్నారు. ఆనాటి నుంచి కార్మిక, కర్షక సమస్యలను పోరాడి పరిష్కరిస్తూ వస్తున్న ఏఐటీయూసీ నేడు పెట్టుబడిదారీ వ్యవస్థ ఏర్పడగా దోపిడిలేని సమాజ నిర్మాణ నిర్మాణానికి పోరాడడం తప్పదన్నారు. కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ , జిల్లా కార్యవర్గ సభ్యులు శివయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు వడ్ల మంజుల , మీనాక్షి ,మండల అధ్యక్షుడు శివ , యాదగిరి, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఎం . సత్తిరెడ్డి, శంకర్పల్లి సుధీర్, ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్ గౌడ్, బి కే యంయు జిల్లా అధ్యక్షుడు జె.అంజయ్య , సీనియర్ నాయకులు షౌరీలు మురళి, అనెక్స్ గ్లాస్ కంపెనీ కార్మికులు నర్సింలు, జైపాల్ రెడ్డి, ప్రశాంత్, అంజాద్,భాగ్యమ్మ, మురళి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలల్లో చేపపిల్లలు పంపిణీ



**లింగాల ఘణపురం, నవంబర్ 1(మనం న్యూస్):** మండలంలోని లింగాల ఘణపూరం, ,గుమ్మడవెల్లి,కుందారం,నేలపోగుల,వడ్డిచర్ల, వనపర్తి, పటేల్గూడెం, గ్రామాలల్లో శుక్రవారం మత్స్యశాఖఅధికారులు చేపపిల్లలు పంపిణీ చేశారు. లింగాల ఘణపురం గ్రామంలోని పాత చెరువు, కొత్తచెరువులో చేపపిల్లువేశారు. ఈ సందర్భంగా మత్యాశాఖ అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ కార్యక్రమం చేపట్టినది అని, దీనిలో భాగంగా 3 లక్షల 81 వేయి పిల్లలు పంపిణీ చేయటం జరిగిందన్నారు. మత్యకార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు వెంకటేశ్వర్లు,పూర్ణచంధర్,ఫిషర్ మెన్లు,లింగాల ఘణపురం సొసైటీ అధ్యక్షులు ఇట్టుకల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కాషాబోయిన యాదగిరి,కార్యదర్శి ఉస్తేపు శ్రీను,సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## సెలూన్ని ప్రారంభించిన చిలుక ఉపేందర్ రెడ్డి



**రంగారెడ్డి,నవంబర్ 01(మనం న్యూస్) :** మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ పరిధిలో శ్రీ రామకృష్ణ పురంలో ప్రిన్స్ యూనిసెక్ సెలూన్ ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులుచిలుక ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగం వైపు పరుగులు పెట్టకుండా, తన సొంత కాళ్లపై నిలబడే విధంగా వ్యాపారాన్ని ప్రారంభించుకోవడం గొప్ప విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో సెలూన్ యజమాని రవి కుమార్, సాయి, రాజు, విప్లవ్ పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కకు దీపావళి శుభాకాంక్షలు

- చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీం భరత్



**చేవెళ్ల,నవంబర్ 01(మనం న్యూస్) :** రాష్ట్ర మంత్రి సీతక్కను చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీం భరత్ పలువురు నాయకులతో కలిసి శుక్రవారం నగరంలోని తెలంగాణ ప్రజా భవన్లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మంత్రి సీతక్కకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్ ,మొయినాబాద్ మండల అధ్యక్షుడు మాణయ్య, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, బాకారం మాజీ సర్పంచ్ వెంకట రెడ్డి, సీనియర్ నాయకులు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.


## ప్రజలకు మంచి సేవలు అందించాలి

- కలెక్టర్ను కలిసిన డీఎంఅండ్హెచ్వో



**జనగామ, నవంబర్ 1 (మనం బ్యూరో):** ప్రజలకు మంచి సేవలు అందించి పదవిలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ రిజర్వాన్ భాషా షేక్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా మల్లికార్జునరావు పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజర్వాన్ షేక్ను ఆయన కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్కు పూల మొక్కను అందజేశారు.

## చేవెళ్ల నూతన ఆర్డీవోకు శుభాకాంక్షలు



**చేవెళ్ల, నవంబర్ 01(మనం న్యూస్) :** చేవెళ్ల నూతన ఆర్డీఓగా చార్జి తీసుకున్న సందర్భంగా రాజేందర్ బిజెపి కన్వీనర్ మంగలి శివ, రామేశ్వరం ప్రీత్వి, జాలిగం, అభిలాష్ లు కలిసి నూతన ఆర్డిఓకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రేపు ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన వన సమారాధన

- హాజరు కానున్న 20 వేల మంది ఉద్యోగులు
- కుల, మత, రాజకీయాలకతీతంగా ఆత్మీయ సమ్మేళనం
- టీజీఇ జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు వెల్లడి




**ఖమ్మం, నవంబర్ 1(మనం బ్యూరో):** ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజల వద్దకు చేర్చేందుకు నిత్యం పని ఒత్తిడితో ఉండే ఉద్యోగులలో మానసిక ఒత్తిడిని తగ్గించి, ఉత్సాహాన్ని, ఐక్యతను పెంచేందుకు ఈ నెల 3న(ఆదివారం) తెలంగాణ ఉద్యోగుల, గెజిటెడ్ ఆఫీసర్స్, ఉపాధ్యాయులు,కార్మికులు, పెన్షనర్స్ మొత్తం 20 వేల మంది ఉద్యోగ కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనంతో పాటు వనసమారాధన నిర్వహిస్తున్నట్టు టీజీఇ జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం గొల్లగూడెం రోడ్డు లోని చెరుకూరి మామిడి తోటలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. వనసమారాధనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సైతం హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. 206 సంఘాలతో జేఏసీ ఏ విధంగా ఏర్పడిందో, అదేవిధంగా పూర్వ వైభవం తేవడానికే ఈ ప్రయత్నమన్నారు. ఉద్యోగులలో మానసిక ఉల్లాసాన్ని పెంచేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఉద్యోగుల ఐక్యతను చాటిచెప్పే లక్ష్యంతో కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసామన్నారు. దీనికి జిల్లాకు చెందిన రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులతో పాటుగా జిల్లాకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మెన్లు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ ను ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించామని వివరించారు. అలాగే ఎంపిక చేసిన కొందరికి సన్మాన కార్యక్రమం ఉంటుందని అన్నారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగే ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కు ఉద్యోగుల కుటుంబ సంభ్యులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.వన సమరాధనకు ఉద్యోగుల కుటుంబాలు వచ్చే వీలుగా ఖమ్మం నగరంలోని ఆరు సెంటర్ల నుంచి ప్రత్యేకంగా బస్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటుతో ఉద్యోగులకు నమ్మకం పెరిగిందన్నారు. అపరిష్కృతంగా ఉన్న ఐదు డీఏలలో ఒక్క డీఏ ను మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్ ఉద్యోగుల 53 డిమాండ్లను ప్రభుత్వం ముందుంచి, పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ సంఘం ఎస్టీఎఫ్ రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు, నాగిరెడ్డి, టీజీఓ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, కార్యదర్శి వేలాద్రి, టిఎన్‌జిఓస్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, కొణిదెన శ్రీనివాస్, జడ్ ఎస్ జయపాల్, ఇతర జెఏసి, భాగస్వామ్య ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి గిరిజన సమ్మేళనం జయప్రదం చేయండి




**కారేపల్లి, నవంబర్ 1 (మనం న్యూస్):** తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గుగులోత్ ధర్మా ప్రథమ వర్ధంతి సందర్భంగా నవంబర్ 5న ఖమ్మంలో జరిగే రాష్ట్ర స్థాయి గిరిజన సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని సింగరేణి మండల గిరిజన సంఘం అధ్యక్షులు అజ్మీర శోభన్ నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం కారేపల్లి మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం మాలోతు బాలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శోభన్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల సమస్యల పైన స్పందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందన్నారు.ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన చట్టాలను ప్రతిష్టంగా అమలు చేసి గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ఖమ్మంలో జరిగే రాష్ట్ర స్థాయి గిరిజన సమ్మేళనానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సమావేశానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బానోత్ కిషన్ నాయక్, భూక్యా పవన్ నాయక్, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ పోటీలో క్రీడాకారిణి ప్రతిభ

- అభినందించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం, నవంబర్ 1(మనం న్యూస్):** ఇటీవల ఆచార్య నాగార్జున యూనివర్సిటీ(గుంటూరు)లో జరిగిన 35వ సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ పోటీల్లో మిడ్లే రిలేలో పాల్గొని 3వ స్థానం సాధించి సత్తా చాటిన ఖమ్మం యూనిట్ హోంగార్డు రహీమ్ కుమార్తె షేక్.ఆఫ్రిన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. ఖమ్మం అథ్లెటిక్స్ కోచ్ గౌస్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న షేక్.ఆఫ్రిన్ హైదరాబాదు ఉస్మానియా యూనివర్శిటీ గ్రౌండ్స్ లో జరిగిన 10వ తెలంగాణ స్టేట్ యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్, హనుమకొండ జెఏన్ స్టేడియంలో జరిగిన 10 వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్. కరీంనగర్ ప్రాంతీయ హస్టల్ లో జరిగిన 9వ తెలంగాణ రాష్ట్ర సౌత్ జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్ 200,400 మీటర్లలో ట్రిబుల్ జంప్ అథ్లెటిక్స్ క్రీడ పోటీలలో పాల్గొని ప్రతిభ చాటి పతాకాలను సాధించారు. కార్యక్రమంలో అర్ ఐ సురేష్ పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి ఆంగ్ల భాష పరిజ్ఞానం అందేలా చర్యలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మత్తు పదార్థాల అలవాటు పడిన పిల్లలకు కౌన్సెలింగ్
- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్





**ఖమ్మం, నవంబర్ 1(మనం బ్యూరో):** ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి ఆంగ్ల పరిజ్ఞానం అందేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం మామిళ్ళగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు ఆంగ్ల పాఠ్యాంశం బోధిస్తున్న తీరును జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తరగతి గదిలో విద్యార్థినులతో కలిసి కూర్చొని పరిశీలించారు. ఆంగ్ల భాష పట్ల భయం అవసరం లేదని, ప్రతిరోజు ఒకరికొకరు కొంత సేపు ఆంగ్లంలో మాట్లాడుకుంటే భాషను సులువుగా నేర్చుకోవచ్చని అన్నారు. కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారిని ఆంగ్లంలో మాట్లాడించి, వారిని చైతన్య పరిచారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై, బోధన ప్రమాణాలు, పాఠశాల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆంగ్లం సులువుగా అర్థం చేసుకొని, మాట్లాడే విధంగా యూ కెన్ లెర్న్ స్పోకెన్ ఇంగ్లీష్ కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలో అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి సైతం ఆంగ్ల పదాలు సరిగ్గా ఉచ్చరించి మాట్లాడే విధంగా బోధించాలని కలెక్టర్ సూచించారు.పాఠశాలల్లో 80 శాతం కంటే తక్కువ అటెండెన్స్ ఉన్న విద్యార్థుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హై స్కూల్ చదివే బాలికలకు పీరియడ్స్ టైంలో పాఠశాలకు గైర్హాజరు కాకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. బేస్ లైన్ పరీక్షను పక్కాగా నిర్వహించి క్రమపద్ధతిలో విద్యార్థుల ప్రమాణాలు పెంచేలా చూడాలని అన్నారు. పాఠశాలలో పిల్లల, ఉపాధ్యాయుల హాజరు, నాణ్యమైన భోజనం, పాఠ్యాంశాల బోధన విధానం, తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. బాలికల టాయిలెట్ల నిర్వహణ పై శ్రద్ధ వహించాలని, టాయిలెట్లను రెగ్యులర్ గా శుభ్రం చేయాలని అన్నారు. పిల్లలకు చిన్నతనం నుంచి చేతులు కడుక్కునే అలవాటు వచ్చేలా చూడాలని అన్నారు. పాఠశాలల్లో కొంతమంది విద్యార్థులు మందు, మత్తు పదార్థాలకు అలవాటు పడినట్లు గుర్తించామని, వారి తల్లి దండ్రులకు సమాచారం అందించి కౌన్సిలింగ్ ఇచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ సఫలీకృతం కాలేదని పాఠశాల హెడ్ మాస్టర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. పాఠశాలకు పిల్లల హాజరు తక్కువగా ఉందని, రెగ్యులర్ గా పాఠశాలకు వచ్చేలా చూడాలని, పిల్లలను మానిటర్ చేయాలని కలెక్టర్ సూచించారు. మత్తు పదార్థాలకు బానిస పడిన పిల్లలకు వెంటనే కౌన్సెలింగ్ ఇవ్వాలని, ఇది సులువు కానప్పటికీ టీచర్లు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. మత్తుకు బానిసైనా విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాలలో డైనింగ్ హాల్ లేకపోవడం, ప్లే గ్రౌండ్ లేకపోవడంతో ప్రత్యామ్నాయ ప్రదేశానికి ఆలోచన చేయాలన్నారు. పాత డిఆర్డీవో కార్యాలయ భవనాలను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. భవనాల సద్వినియోగం చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఏఎంఓ రవి, పాఠశాల హెచ్ఎం లక్ష్మి, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తుది శ్వాస వరకు ప్రజాసేవలోనే ఉంటా



- 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లను చూశా
- కార్యకర్తల బలమే కొండంత అండ
- మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు

**పాల్వంచ, నవంబర్ 1 (మనం న్యూస్) :** తుది శ్వాస వరకు రాజకీయాల్లో కొనసాగుతూ.. ప్రజా సేవకు కృషి చేస్తానని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. తమ కుటుంబం కెసిఆర్ వెంటే ఉంటూ పని చేస్తుందని స్పష్ట ప్రకటన చేశారు. తన స్వగృహంలో అభిమానులు కార్యకర్తల మధ్య జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరుపుకున్నారు. మాజీ మంత్రి వనమా జన్మదినం సందర్భంగా అభిమానులు, కార్యకర్తలతో పాత పాల్వంచ వనమా స్వగృహం కోలాహలంగా మారింది. వందలాది అభిమానులు కార్యకర్తలు ఉదయం నుంచే వనమా గృహానికి చేరుకొని పోటా పోటీగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పాల్వంచ లో సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరావు చేతుల మీదుగా వనమా భారీ కేక్ కట్ చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వనమా ఇంట అభిమానుల సందడి నెలకొంది. పార్టీలకు అతీతంగా వనమా ఇంటికి చేరుకున్న నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ.. వనమాతో తమకున్న విశ్వాసాన్ని, ప్రేమను పంచుకున్నారు. సుదీర్ఘ బంధాన్ని గుర్తు చేసుకున్నారు. వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ వనమా వెంకటేశ్వరరావు-పద్మావతి దంపతులు ఆశీర్వచనాలు అందుకున్నారు. పుట్టినరోజు వేడుకల్లో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కిలారు నాగేశ్వరావు, దిండిగాల రాజేందర్, మాజీ ఎంపీపీ మడివి సరస్వతి, కనగాల బాలకృష్ణ,మల్లెల రవిచంద్ర,మంతపురి రాజు గౌడ్, కాంపెల్లి కనకేష్ పటేల్, మల్లెల శ్రీరామ్మూర్తి, పూసల విశ్వనాథం, బట్టు మంజుల, కరాటే సింధు తపస్వి, డిష్ నాయుడు, కాపు సంగం నాయుడు, దళిత నాయకులు దాసరి నాగేశ్వరావు, కాల్వ ప్రకాష్, సమయ్య గౌడ్,భూక్యా వీరన్న, డాబా శంకర్ బీసీ నాయకులు సత్యనారాయణ, రవి, దంతెలాబోర వీరాజు, నారకట్ల రాజాశేఖర్, బి ఆర్ ఎస్ వి జూపెల్లి దుర్గప్రసాద్, కంచర్ల రామారావు, టి ఆర్ వీ కె ఎస్ రాష్ట్ర నాయకులు చారుగుండ్ల రమేష్, కొత్వాల సత్యనారాయణ, ఏనుగుల శ్రీను ముత్యాల రమణమూర్తి, బండ్ల పవన్, నవభారత్ రాంబాబు, బట్టు సురేష్, జవహర్, కుంపటి శివ, రాష్ట్ర గిరిజన నాయకులు వాసం రామకృష్ణ, 1104 యూనియన్ కోటి, 327 యూనియన్ అధ్యక్షులు వజీర్, 1535 యూనియన్ నాయకులు శ్రీధర్, సాక్షి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు జాలే జానకి రెడ్డి, ఎర్రంశెట్టి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లిప్తంగా ఉన్న అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

- వ్యవహార శైలి మార్చుకోవాలని హెచ్చరిక
- లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల అందజేత
- ఏజెన్సీలో పని చేయడం అదృష్టంగా భావించాలి



**కామేపల్లి, నవంబర్ 1 (మనం న్యూస్):** కామేపల్లి మండలంలో విధుల్లో నిరిప్తంగా ఉన్న పలువురు మండల అధికారులపై ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం కామేపల్లి మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటించారు. ముందుగా మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తు.చ తప్పకుండా అమలుపరచడం జరుగుతుందని ప్రజలకు హామీ ఇచ్చారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం, ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే అమలులోకి తెచ్చిందన్నారు. నెల మొదటివారంలో అర్హులైన బీద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం పూరి గుడిసె బీదలకు సొంత ఇల్లు కల నెరవేర్చబోతుందని భరోసా కల్పించారు. సొంత భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వ భూమి కేటాయించి ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం కొన్ని వేల కోట్ల అప్పు చేసిందని అయినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం ప్రతి ఒక్క హామీని నెరవేర్చుకుంటూ ముందడుగు వేస్తున్నారని చెప్పారు. తహశీల్దార్ సుధాకర్ అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి, కొండాయిగూడెం సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, డి హనుమంతరావు, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి, లాకావత్ సునీత లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ జర్పుల లక్ష్మణ్ నాయక్ పలు శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డు ఆఫీసర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం



- పోలీస్ శాఖలో క్రమశిక్షణ, సమయపాలన చాల ముఖ్యం
- హోంగార్డు ఆఫీసర్ల ఆత్మీయ సమావేశంలో పోలీస్ కమిషనర్

**ఖమ్మం, నవంబర్ 1(మనం న్యూస్):** పోలీసుశాఖలో విధులు నిర్వహించే హోంగార్డు ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. శుక్రవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ కళ్యాణ మండపంలో హోంగార్డు ఆఫీసర్ల శాఖపరమైన సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు ముఖముఖి కార్యక్రమం ఏర్పాటు చేవారు. ఈ సందర్భంగా హోంగార్డు ఆఫీసర్లను ఉద్దేశించి పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...పోలీస్ శాఖలో కీలకమైన భాధ్యతలు నిర్వహిస్తున్న హోంగార్డు ఆఫీసర్ల సమస్యలను తన పరిధిలో చేయగల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా రావలసిన ఇతర సమస్యలపై ఉన్నతాధికారులతో మాటాడి పరిష్కారిస్తామన్నారు. శాంతి భద్రతల సమస్య తలెత్తినప్పుడు, విధి నిర్వహణలో పోలీసులకు సహాయకారిగా ఉండే హోంగార్డు ఆఫీసర్లకు వ్యక్తిగత క్రమశిక్షణ, సమయపాలన చాల ముఖ్యమని అన్నారు. హోంగార్డులు తన దృష్టికి తీసుకొచ్చిన హాస్పిటల్ ట్రిట్మెంట్ లో రాయితీ, కాలేజ్ ఫీజులలో రాయితీల కోసం సంబంధిత యాజమాన్యంతో మాట్లాడి పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. పోలీస్ శాఖలోభాధ్యతయుతమైన విధులు నిర్వహిస్తున్న హోంగార్డు ఆఫీసర్లు తమ సమస్యల పరిష్కారానికి సరైన మార్గంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో నిబంధనలు అతిక్రమించి క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడవద్దని సూచించారు. హోంగార్డు విభాగం నియమ, నిబంధనలు ఈ సందర్భంగా వివరించారు. ఆనంతరం హోంగార్డు ఆఫీసర్ల విశ్రాంతి కోసం నిర్మిస్తున్న బ్యారక్ ను సందర్శించి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా హోంగార్డు ఆఫీసర్లు పోలీస్ కమిషనర్ గారికి విన్నతుల పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన పోలీస్ కమిషనర్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తమని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లాఆర్డర్ ప్రసాద్ రావు, ఎస్బీ ఏసీపీ సాంబరాజు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోండి

**కారేపల్లి, నవంబర్ 1 (మనం న్యూస్):** కారేపల్లి ఎస్ఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న వైరా తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉపాధ్యాయ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.శైలజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో తెలుగు పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్ స్థానం ఖాళీగా ఉందని వాటిని ఔట్సోర్సింగ్ విధానంలో భర్తీ చేసేందుకు ఔత్సాహికుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామన్నారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ, పీజీ, బీఈడీ చదివి 55 శాతం ఉత్తీర్ణత, మూడు సంవత్సరాల బోధన అనుభవం కలిగి ఉన్న అభ్యర్థులు నవంబర్ 4వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు కారేపల్లిలోని ఎస్ఆర్ఆర్ కాలేజీలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలో సంబంధిత ధ్రువీకరణ జిరాక్స్ పత్రాలు తీసుకొని దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్




**ఖమ్మం, నవంబర్ 1 (మనం న్యూస్):** ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల న్యాక్ ఏ గ్రేడ్ సాధించినట్లు ప్రిన్సిపాల్ డా. పద్మావతి తెలిపారు. న్యాక్ టీం ఈనెల 24 25 తేదీలలో కళాశాలను సందర్శించి మౌలిక వసతులు విద్య పరిశోధన ఫలితాల పైన సంతృప్తి వ్యక్తం చేసారని తెలిపారు. కళాశాలకు ఏ గ్రేడ్ రావడానికి విద్యార్థులు, అధ్యాపకులు పూర్వ విద్యార్థులు, అభివృద్ధి కమిటీ సభ్యులు సహకరించారని తెలిపారు. ఐక్యూఏసి బాద్యులు రాకేష్ శ్రీరామ, వైస్ ప్రిన్సిపాల్ జానకి రామారావు, అధ్యాపకులు బొంద్యాలు, ప్రవీణ్, కృష్ణవేణి, ఇందిర, విద్యా ప్రవీణ, మార్జియన, రాంకుమార్, పద్మ రాణి, చేకూరి రమేష్, రమాదేవి, శ్యామల దేవి, శ్రీనివాస్ రావు, యాకోబు, వెంకన్న, కవిత, పేరెల్లి శ్రీను, రామారావు, చరిత్ర, గాయత్రి, సింధు, శైలజ, సాగరిక, వెంకన్న, దీప్తి, రామారావు లను ప్రిన్సిపాల్ అభినందించారు.

## రైతు రుణమాఫీ లిస్ట్ సిద్ధం




**భద్రాచలం, నవంబర్ 1 (మనం న్యూస్):** భద్రాచలం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రైతు రుణమాఫీ అయిన వారికి సంబంధించిన మండలాలు వారిగా జాబితాలు వచ్చాయి. రైతు రుణమాఫీ అయిన వారి జాబితాలను అగ్రికల్చర్ అధికారులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదగా ప్రారంభించారు. మండలాలు వారిగా అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యేకు టిడిపి వినతి

**దమ్మపేట, నవంబర్ 1 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ కు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పలు ప్రజా సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఇందిరమ్మ గృహాలు గ్రామపంచాయతీలో సిమెంట్ రోడ్లు రేషన్ కార్డులు రుణమాఫీ రైతుబంధు వివిధ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చాలా చెన్నయ్య ములకలపల్లి వారది సత్యనారాయణ ఎండి ఒలీపాషా పానుగంటి రామారా వు కట్టం ఎర్రప్ప తల్లా వెంకటేశ్వర్ రావు కె చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ
Follow :
@Manamnews
మనం
శనివారం | హైదరాబాద్
02 11 2024


# ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంలో స్టార్ హోటళ్ల నిర్మాణం

- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు







**నాగార్జునసాగర్, నవంబరు 01 (మనం న్యూస్):** నాగార్జునసాగర్, బుద్ధవనం పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంలో స్టార్ హోటల్ నిర్మాణంతో పాటు, వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుద్ధవనం పరిసర ప్రాంతాలను శ్రీ రామచంద్ర మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కమలేష్ డి.పాటిల్ (దాజి )తో కలిసి పరిశీలించారు.ముందుగా విజయ విహార్ లో బుద్ధవనం లే-అవుట్ ,విజయ విహార్ లేఔట్లను పరిశీలించారు .మొత్తం 270 ఎకరాల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్న బుధవనంలో ఉన్న విశేషాలను రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండి .ప్రకాష్ రెడ్డి , బుద్ధవనం కన్సల్టెంట్ శివనాగిరెడ్డిలు మంత్రికి, దాజికి వివరించారు.నాగార్జునసాగర్ , బుద్ధవనానికి ఆసియా ఖండంలోని పలు దేశాల నుండి బౌద్ధులు ఇక్కడికి వస్తారని, ప్రత్యేకించి శ్రీలంక, ఇతర ఆసియా ఖండాల నుండి ఎక్కువ మంది వస్తారని, వారికి అవసరమైన సౌకర్యాలు, వసతులు కల్పించాల్సి ఉందని ,అప్పుడు ఇంకా ఇతర దేశాల నుండి సైతం బౌద్ధులు ఇక్కడికి వచ్చేందుకు అవకాశం ఉందని మంత్రి అన్నారు. బుద్ధవనం పరిసర ప్రాంతాలతో పాటు, విజయ విహార్ లో ఉన్న స్థలం వివరాలు, అలాగే నాగార్జునసాగర్ చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములపై సర్వే నిర్వహించి వివరాలు సమర్పించాలని ఈ సందర్భంగా మంత్రి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ఆదేశించారు. అనంతరం మంత్రి, దాజితో కలిసి బుద్ధవనం పక్కన ఉన్న విపస్యన ధ్యాన కేంద్రం పరిసర ప్రాంతాలను, ఇతర ప్రదేశాలను పరిశీలించారు. ఆ తర్వాత స్థానిక శాసనసభ్యులు కె.జయవీర్ క్యాంపు కార్యాలయంలో మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నాగార్జున సాగర్ ను అభివృద్ధి చేసేందుకు, ప్రత్యేకించి పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు పర్యాటకశాఖ తరపున చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుద్ధవనం చూడడానికి ప్రపంచంలోని ఇతర దేశాల నుండి ఆసియా దేశాల నుండి ఎంతోమంది భౌద్ధులు ,ఇతరులు వస్తున్నారని,ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడంలో భాగంగా సౌకర్యాలను కల్పించేందుకు, ముఖ్యంగా బుద్ధవనం పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో స్టార్ హోటల్ నిర్మాణం, నాగార్జునసాగర్ రిజర్వాయర్లో వాటర్ స్పోర్ట్స్ను పెద్ద ఎత్తున అభివృద్ధి చేసేందుకు హైదరాబాద్ సమీపంలో ఉన్న రామచంద్ర మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దాజితో కలిసి సందర్శించినట్లు తెలిపారు .స్టార్ హోటల్, వాటర్ స్పోర్ట్స్ తో పాటు, ఈ ప్రాంతంలో అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే విధంగా కాటేజీల నిర్మాణాన్ని చేపట్టనున్నామని, నాగార్జునసాగర్తో పాటు, నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నూటికి నూరు శాతం పెద్ద ఎత్తున టూరిజాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి వెల్లడించారు. అంతకుముందు విజయ్ విహార్ లో స్థానిక శాసనసభ్యులు కే.జయవీర్ మాట్లాడుతూ, నాగార్జునసాగర్ ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు మంచి అవకాశాలు ఉన్నాయని, ప్రత్యేకంగా కృష్ణా నది సమీపంలో ఉండడం ,కొండలు ,ఇక్కడ పరిసరాలు ,బుద్ధవనం పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు మంచి ఆస్కారం ఉందన్నారు.రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎం డి ప్రకాష్ రెడ్డి,ఓఎస్ డి. సూధన్ రెడ్డి, బుద్ధిష్ట్ కన్సల్టెంట్ శివనాగిరెడ్డి, బుద్ధవనం డిజైనర్, ఇంచార్జ్ శ్యాంసుందర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తదితరులు ఉన్నారు.

## శ్రీనివాస్‌ను పరామర్శించిన వెంకటేశ్వర్లు



**మర్రిగూడ, నవంబర్ 01 (మనం న్యూస్) :** మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన బీజేపీ ఓబీసీ మోర్చా నల్గొండ జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ తండ్రి రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు శుక్రవారం రోజు సాయంత్రం మర్రిగూడ లోని పిట్టల శ్రీనివాస్ ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు పాలకూరి ఎలంద్ర, మండల అధ్యక్షులు రాజేందర్ నాయక్, జిల్లా నాయకులు గ్యార గోపాల్,జిల్లా కార్యవర్గ సభ్యులు వినేపల్లి శ్రీనివాస్ రావు,జిల్లా ఎస్ సి మోర్చా ఉపాధ్యక్షులు గ్యార యాదగిరి, సిలువేరు వెంకటేష్, కుక్కల వెంకటేష్, నూకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజవరం మేజర్ కాలువలో నాచు గుర్రపు డెక్క తొలగింపు



**తిరుమలగిరి(సాగర్) అక్టోబర్ 31 (మనంన్యూస్) :** నాగార్జున సాగర్ ఎడమ కాలువ పరిధిలోని మొదటి తూము అయినటువంటి రాజవరం మేజర్ కాలువలో నాచు గుర్రపు డెక్క ఆకులు బాగా పెరిగి నీటి ప్రవాహానికి అడ్డుగా ఉండడం వలన పొట్ట దశలో ఉన్న వరి పొలాలకు నీరు అందకపోవడంతో రైతులు స్థానిక శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే హాలియ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాలసాని చంద్రశేఖర్, రాజవరం మాజీ ఎంపీటీసీ నెమలి శ్రీధర్ రెడ్డిలకు నాచు గుర్రపు డెక్క ఆకులను తొలగించే పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు జెసిబి తో నాచు తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ శరీపుద్దీన్,తిరుమలగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేండ్ల భాస్కర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు అక్రం,గోపి తదితరులు పాల్గొన్నారు.

# సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- సూర్యాపేట మున్సిపాలిటీలోని క్రిష్ణ కాలని వార్డు నెం 14లో ఇంటింటి సర్వే పరిశీలించిన అదనపు కలెక్టర్



**సూర్యాపేట, నవంబర్ 01 (మనం న్యూస్):** పకడ్బందీగా ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తెలిపారు. శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని క్రిష్ణ కాలని లో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కొన్ని ఇండ్లను సందర్శించి అతికించిన స్టిక్కర్ను పరిశీలించారు వారి కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమగ్ర సర్వేలో ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వే కార్యక్రమాలు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. మున్సిపల్ పరిధిలోని అన్ని ఏర్పాట్లు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఇంటికి ఎన్యుమరెటర్లు వెళ్లి నిర్ణీత ప్రొఫార్మాలో సర్వే వివరాలను నమోదు చేయాలన్నారు. సర్వే పూర్తయిన ఇంటికి స్టిక్కర్లను అతికించాలన్నారు. ఇంటి జాబితా ఫారంలో అన్ని ప్రశ్నలకు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్ ఐ శ్రీధర్, డిలింగ్ అసిస్టెంట్ గోపారపు రాజు, గౌసిద్దీన్ పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యం పాలిట సంజీవని సీఎం సహాయనిధి

- పేద ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్
- హుజూర్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి



**హుజూర్ నగర్, నవంబర్ 1(మనం న్యూస్) :** పేద ప్రజలఆరోగ్యం పాలిట సంజీవనిలా సీఎం సహాయ నిధి పథకం తోడ్పాటును అందిస్తుందని హుజూర్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సీతారాం నగర్ 25వ వార్డు నందు ములకలపల్లి ఉదయ్ కు సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.14,500/-ల చెక్కును మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి,25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సులువ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో భాదితుడికి అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్య కారణాల వలన హాస్పిటల్ వైద్య ఖర్చులు అయిన వారికి తక్షణమే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అతి తక్కువ సమయంలో మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.ప్రజా ప్రభుత్వం త్వరలో రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులను డిజిటల్ పద్ధతిలో పంపిణీ, ఆరోగ్య శ్రీ కార్డు కూడా 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచడం జరిగిందని అవి వెంటనే హాస్పిటల్ లో అమల్లోకి వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్దండ వీరారెడ్డి,దగ్గుబాటి బాబురావు,తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్పి శ్రీధర్ రెడ్డిని సన్మానించిన కోదాడ టౌన్, హుజూర్ నగర్ సీఐలు



**కోదాడ, నవంబర్ 01 (మనం న్యూస్) :** నేర పరిశోధనలో అత్యున్నతమైన ప్రతిభా పాటవాలకు గుర్తింపుగా,సూర్యాపేట జిల్లా కోదాడ సబ్ డివిజన్ డీఎస్పీ మామిళ్ళ శ్రీధర్ రెడ్డి కి 2024 సంవత్సరానికి కేంద్ర హోమ్ మంత్రి దక్షత పతాకాన్ని ప్రకటించడం జరిగింది. శుక్రవారం కోదాడ డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రీధర్ రెడ్డిని కోదాడ టౌన్ సీఐ టి.రాము, హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆలోచన మేరకు అభినందించడానికి వచ్చే వారు శాలువాలు బొకెలు తీసుకురావద్దని నోట్ బుక్ లు,పెన్నులు తీసుకురావాలని సూచించడంతో నోట్ బుక్ లు డీఎస్పీ శ్రీధర్ రెడ్డి కి అందజేయడం జరిగిందని తెలిపారు. డీఎస్పీ శ్రీధర్ రెడ్డి భవిష్యత్ లో ఇంకా ఎన్నో పతాకాలు పొందాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో డీఎస్పీ కార్యాలయ సిబ్బంది,టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలి



**మిర్యాలగూడ, నవంబర్ 01 (మనం న్యూస్) :** నల్గొండ.. ఖమ్మం.. వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ సంఘాల ఉమ్మడి అభ్యర్థిగా బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్నాల వెంకన్నకు అవకాశం కల్పించాలని కోరుతూ శుక్రవారం ఉద్యోగ సంఘం నేతలు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను హైదరాబాద్ లో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడారు. బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా నిరంతరం పోరాటం చేస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వంపై సానుకూలంగా స్పందించారన్నారు. బీసీలలో చైతన్యం కల్పించేందుకు ఈనెల 3వ తేదీన మిర్యాలగూడలో జరిగే బీసీ గర్జన బహిరంగ సభకు అత్యధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు గుడిపాటి కోటయ్య, అర్వ అశోక్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కట్టెబోయిన సైదులు, షేక్ ఉస్మాన్, నడ్డి శివకృష్ణ ఉన్నారు.

## ప్రెస్‌క్లబ్ నల్గొండ నూతన కమిటీ

- అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా చంద్రశేఖర్ రెడ్డి, వంగాల శ్రీనివాస్ రెడ్డి
- గౌరవ అధ్యక్షులుగా గార్లపాటి కృష్ణారెడ్డి



**నల్లగొండ, నవంబర్ 01 (మనం న్యూస్):** ప్రెస్ క్లబ్ నల్గొండ నూతన కమిటీని గురువారం పట్టణంలోని టిపా స్ కార్యాలయంలో ఎన్నుకున్నారు.

**గౌరవ సలహాదారులు**

పి. ప్రభాకర్ రెడ్డి,టియూడబ్ల్యూజె (ఐజెయూ)
పుప్పాల మట్టయ్య, టిడబ్ల్యూజెఎఫ్
వెకెన్సీ (143)
చింతకింది గణేష్ (సాక్షి)
డి. సత్యనారాయణ (సూర్య)
రాతికింది అంజయ్య(మన తెలంగాణ)
పసుపులేటి కిరణ్ (ఆంధ్రప్రభ)
ఎం. యాదగిరి (సూర్య)
వెంకటేశ్వర్లు (న్యాయం కావాలి)
విజయ్ (సత్య)
సాదత్ అలీ (నవతెలంగాణ)
మామిడి దుర్గాప్రసాద్ (సిటీ కేబుల్)
సోమ చంద్రశేఖర్ (మన సాక్షి)
జుబేర్ అహ్మద్ (సాహఫియే ఈ దెక్కన్)
శేశరాజుపల్లి వీరస్వామి(వార్త)

**కార్యవర్గం :**

1.అధ్యక్షులు : ఎర్రెడ్ల చంద్రశేఖర్ రెడ్డి (10 టీవీ)
2.జనరల్ సెక్రటరీ : వంగాల శ్రీనివాస్ రెడ్డి (సాక్షి)
3. కోశాధికారి : గుండాల యాదగిరి (నమస్తే తెలంగాణ)
4. ఉపాధ్యక్షులు : కట్టా సుధాకర్ (ఈనాడు)
5. ఉపాధ్యక్షులు (ఎలక్ట్రానిక్ మీడియా ) : విజయ భాస్కర్ ( టీవీ)
6. ఉపాధ్యక్షులు : జెల్లా యాదయ్య (ప్రజాపక్షం)
7. ఉపాధ్యక్షులు (ఉర్దూ మీడియా) : అశ్వక్ అహ్మద్ (ది ఇత్తేమాద్)
8. ఉపాధ్యక్షులు (చిన్న పత్రికలు) : ఏ. మధనాచారి (జనవార్త)
9. ఉపాధక్షులు : సయ్యద్ జాకిర్ అలీ (నమస్తే తెలంగాణ)
10. సంయుక్త కార్యదర్శి (వీడియో జర్నలిస్ట్) : నత్తి ఉపేందర్ కుమార్(టీవీ 5)
11. సంయుక్త కార్యదర్శి (ఫోటో గ్రాఫర్) : బజరంగ్ ప్రసాద్ (సాక్షి)
12. సంయుక్త కార్యదర్శి : మీసాల శ్రీనివాస్ (సాక్షి)
13. సంయుక్త కార్యదర్శి (డెస్క్ జర్నలిస్ట్) : కోమటిరెడ్డి రవీందర్ (నవతెలంగాణ)
14. సంయుక్త కార్యదర్శి : మహ్మద్ సయ్యద్ (మనం)
15. సంయుక్త కార్యదర్శి : పి రామకృష్ణ (అక్షరకలం)
16. కార్యదర్శి (మహిళ) : మంజుల (డీడీ న్యూస్)
17. కార్యదర్శి (కల్చరల్) : జూలకంటి అశోక్ రెడ్డి (టీవీ 5)
18. కార్యదర్శి (స్పోర్ట్స్) : లింగయ్య (ఆంధ్రప్రభ)
19. కార్యదర్శి (పబ్లిసిటీ) : వరకాంతం కిరణ్ రెడ్డి (ఐ న్యూస్)

**ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ :**

20. జాజుల కృష్ణ (వార్త)
21. ఎల్. సత్యనారాయణ (వెలుగు)
22. కె. కనకయ్య (మన తెలంగాణ)
23. ఎన్. మల్లేష్ (తెలంగాణ సంకల్పం)
24. డి. ప్రేమ్ కుమార్ (ప్రజాపక్షం)
25. పి రమేష్(నమస్తే తెలంగాణ)
26. ఎం. హరిప్రసాద్ (రాజ్ న్యూస్)
27. పి. అశోక్ కుమార్ (అక్షర అన్వేషణ)

## నూతన నియామకం




**చండూరు, నవంబరు 01 (మనం న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ బుధవారం చండూరు పట్టణానికి చెందిన నల్ల సత్యనారాయణ గౌడ్ కి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ చండూరు పట్టణ అధ్యక్షుడి గా నియామక పత్రాన్ని హైదరాబాద్ గాంధీభవన్‌లో అందించడం జరిగింది. ఈ సందర్భంగా నల్ల సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ చండూరు పట్టణ అధ్యక్షుడి గా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ కి, సహకరించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి గండూరి నరసింహ, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు రావిరాల రాజేంద్రప్రసాద్ , తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సభ్యులకు,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు స్థానిక మండల కేంద్రంలో హరిత విప్లవం,పేదరిక నిర్మూలలకై కృషి చేసిన మహనీయురాలు భారతదేశపు తొలి మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకల్లో గురువారం పాల్గొన్నారు ఇలాగే మునుముందు పార్టీ కార్యక్రమాలు కొనసాగిస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## రఫ్ఫాడించిన రవీంద్ర జడేజా.. !



న్యూజిలాండ్‌తో జరుగుతున్న మూడో టెస్టులో టీమిండియా స్పిన్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా(5/65) ఐదు వికెట్లతో సత్తా చాటాడు. అతనికి తోడుగా వాషింగ్టన్ సుందర్(4/81) నాలుగు వికెట్లు తీయడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 235 పరుగులకు ఆలౌటైంది. న్యూజిలాండ్ బ్యాటర్లలో విల్ యంగ్(138 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 71), డారిల్ మిచెల్(129 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 82) హాఫ్ సెంచరీలతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. భారత పేసర్ ఆకాశ్‌దీప్ ఓ వికెట్ తీసాడు.

### చెలరేగిన సుందరం..

టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. ఓపెనర్ డెవాన్ కాన్వే(4)ను ఆకాశ్ దీప్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. క్రీజులోకి వచ్చిన విల్ యంగ్‌తో మరో ఓపెనర్ టామ్ లాథమ్ ఆచితూచి ఆడే ప్రయత్నం చేశాడు. కానీ అతన్ని వాషింగ్టన్ సుందర్ క్లీన్ బౌల్ చేశాడు. ఆ కాసేపటికే క్రీజులోకి వచ్చిన రచిన్ రవీంద్ర(5)ను కూడా సుందర్ క్లీన్ బౌల్ చేసి పెవిలియన్ చేర్చాడు. దాంతో 72 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కివీస్ కష్టాల్లో పడింది. క్రీజులోకి వచ్చిన విల్ యంగ్, డారిల్ మిచెల్ పూర్తిగా డిఫెన్సుకు పరిమితమయ్యారు. దాంతో కివీస్ 92/3 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది.

### రఫ్ఫాడించిన జడేజా..

రెండో సెషన్లో ఈ జోడీ అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. ఓపికగా ఆడుతూ.. వీలు చిక్కిన బంతిని బౌండరీకి తరలించింది. ఈ క్రమంలో విల్ యంగ్ 94 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్లో డారిల్ మిచెల్ సైతం సాధికారికంగా బ్యాటింగ్ చేశాడు. భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచిన ఈ జోడీని రవీంద్ర జడేజా విడదీసాడు. విల్ యంగ్ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చి నాలుగో వికెట్‌కు నమోదైన 87 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. అదే ఓవర్‌లో టామ్ బ్లండెల్(0)ను జడేజా క్లీన్ బౌల్ చేసి డకౌట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ కాసేపటి గ్లేన్ ఫిలిప్స్(7) కూడా క్లీన్ బౌల్ చేశాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా మరోవైపు డారిల్ మిచెల్ 90 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇక న్యూజిలాండ్ 192/6 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. మూడో సెషన్ ఆరంభంలోనే ఇష్ సోఢీ(7)ని జడేజా వికెట్ల ముందు బోల్తా కొట్టించగా.. సెంచరీ దిశగా సాగిన డారిల్ మిచెల్‌ను సుందర్ పెవిలియన్ చేర్చాడు. మ్యాట్ హెన్రీ(7)ని క్లీన్ బౌల్ చేసిన జడేజా ఐదు వికెట్ల ఘనతను అందుకోగా.. అజాజ్ పటేల్(1)ను సుందర్ ఔట్ చేసి న్యూజిలాండ్ ఇన్నింగ్సుకు తెరదించాడు.

# ఆఖరి అరగంటలో ఆగమాగం..



వాంఖడేలో జరుగుతున్న మూడో టెస్టులో భారత జట్టు పట్టుబిగించే దిశగా సాగుతోంది. రవీంద్ర జడేజా(5/65), వాషింగ్టన్ సుందర్(4/81)లు తిప్పేయడంతో న్యూజిలాండ్ను 235 పరుగులకే ఆలౌట్ చేసిన టీమిండియా.. ఆ తర్వాత తడబడింది. ఆఖరి సెషన్లో తొందరపాటుకు పోయి కీలక వికెట్లు కోల్పోయింది. అజాజ్ పటేల్ రెండు వికెట్లతో రోహిత్ సేనను దెబ్బకొట్టాడు. దాంతో, తొలి రోజు ఆట ముగిసే సరికి 4 వికెట్ల నష్టానికి 86 పరుగులు చేసింది. శుభ్మన్ గిల్(31 నాటౌట్), రిషభ్ పంత్(1)లు క్రీజులో ఉన్నారు. ఇంకా టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 149 పరుగులు వెనకబడి ఉంది. వాంఖడేలో టాస్ ఓడినా తొలి రోజు టీమిండి యాకు కలిసొచ్చింది. భారత బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు వేసి కివీస్ బ్యాటర్ల జోరును అడ్డుకున్నారు. ఇక స్పిన్నర్లు రవీంద్ర జడేజా(5/65), వాషింగ్టన్ సుందర్(4/81)లు మరోసారి రాణించగా 235 పరుగలకే ప్రత్యర్థిని రోహిత్ సేన ఆలౌట్ చేసింది. కానీ, తొలి రోజు ఆట ముగిసే సరికి కివీస్ ఆటగాళ్లు నాలుగు వికెట్లు తీసి సంతోషంగా డ్రెస్సింగ్ రూమ్కు వెళ్లింది. తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేసి కివీస్‌పై ఒత్తిడి పెంచాలనుకున్న టీమిండియా వ్యూహం ఫలించలేదు. కెప్టెన్ రోహిత్ శర్మ (18) ధాటిగా ఇన్నింగ్స్ మొదలెట్టినా మ్యాట్ హెన్రీకి దొరికిపోయాడు. అయినా శుభ్మన్ గిల్(30 నాటౌట్) జతగా యశస్వీ జైస్వాల్(30) దంచాడు. స్వీప్ షాట్లతో అజాజ్ పట్వే పైచేయి సాధించిన యశస్వీ చివరకు అలాంటి షాట్ ఆడబోయి క్లీన్‌బౌల్ అయ్యాడు.

### హెన్రీ డైరెక్ట్ త్రో

అంతే.. చూస్తుండగానే  రెండు వికెట్లు పడ్డాయి. నైట్ వాచ్మన్గా వచ్చిన మహ్మద్ సిరాజ్(0)ను ఆ తర్వాతి బంతికే అజాజ్ ఎల్బీగా ఔట్ చేసి హ్యాట్రిక్ మీద నిలిచాడు. అయితే.. విరాట్ కోహ్లీ(4) అతడికి కలను కల్లలు చేశాడు. కానీ, నాటౌట్గా మాత్రం నిలువలేకపోయాడు. రచిన్ రవీంద్ర ఓవర్లో అనవసర పరుగుకు ప్రయత్నించిన కోహ్లీని మ్యాట్ హెన్రీ డైరెక్ట్ త్రోతో రనౌట్ చేశాడు. అంతే.. 72-2తో పటిష్టంగా కనిపించిన భారత్ 84 వద్ద 4 వికెట్లు కోల్పోయింది. మైదానంలో అంతా నిశబ్దంగా మారిపోయింది. కోహ్లీ తర్వాత వచ్చిన రిషభ్ పంత్(1) రిస్క్ తీసుకోకుండా ఆడాడు. దాంతో, తొలి రోజు ఆట ముగిసే సరికి టీమిండియా 4 వికెట్లు కోల్పోయి 86 పరుగులు చేసింది.

### మిచెల్, యంగ్ల పోరాటంతో..

తొలి రెండు టెస్టుల్లో భారత బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న న్యూజిలాండ్ వాంఖడేలో తేలిపోయింది. స్టార్ ఆటగాళ్లు విఫలం కాగా మూడో సెషన్లోనే ఆలౌటయ్యింది. భారత స్పిన్నర్ల ధాటికి కివీస్ బ్యాటర్లు చేతులెత్తేయగా టీ తర్వాత కాసేపటికే కివీస్ కుప్పకూలింది. రవీంద్ర జడేజా (5/65), వాషింగ్టన్ సుందర్(481)లు తిప్పేయగా 250 లోపే పర్యాటక జట్టు ఇన్నింగ్స్ ముగిసింది. సెంచరీ దిశగా దూసుకెళ్తున్న డారిల్ మిచెల్ (82)ను ఔట్ చేసిన సుందర్.. అజాజ్ పటేల్(7)ను ఎల్బీగా వెనక్కి పంపి న్యూజిలాండ్ ఇన్నింగ్సుకు తెరదించాడు.

# చరిత్ర సృష్టించిన జస్ప్రీత్ బుమ్రా..



టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలోనే మోస్ట్ ఎక్స్పెన్సివ్ ముంబై ఇండియన్స్ ప్లేయర్గా చరిత్రకెక్కాడు. ఐపీఎల్ 2025 రిటెన్షన్ జాబితాను ముంబై ఇండియన్స్ గురువారం ప్రకటించిన విషయం తెలిసిందే. అందరూ ఊహించినట్లుగానే ముంబై ఇండియన్స్ తమ కోర్ ఆటగాళ్లను రిటైన్ చేసుకుంది. అనూహ్యంగా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాను తమ ఫస్ట్ రిటెన్షన్‌గా రూ. 18 కోట్లకు అట్టిపెట్టుకుంది. సూర్యకుమార్ యాదవ్, కెప్టెన్ హార్దిక్ పాండ్యాలను రూ. 16.35 కోట్లకు రిటైన్ చేసుకుంది. మాజీ కెప్టెన్ రోహిత్ శర్మను నాలుగో ప్లేయర్గా రూ. 16 కోట్లకు అట్టిపెట్టుకుంది. యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో రోహిత్ శర్మ తన సాలరీ క్యాప్‌ను తగ్గించుకున్నట్లు తెలుస్తోంది. తెలుగు తేజం, హైదరాబాద్ స్టార్ తిలక్ వర్మను రూ. 8 కోట్లకు రిటైన్ చేసుకుంది. అయితే బుమ్రాను రూ. 18 కోట్లకు రిటైన్ చేసుకోవడంతో ముంబై ఇండియన్స్ చరిత్రలోనే అత్యధిక సాలరీ అందుకున్న ఆటగాడిగా అతను రికార్డ్ సాధించాడు. ఈ క్రమంలో అతను కామెరూన్ గ్రీన్ హయ్యెస్ట్ ప్రైజ్ రూ. 17.50 కోట్ల రికార్డ్ను అధిగమించాడు. ఐపీఎల్ 2013 సీజన్లో ముంబై ఇండియన్స్ తరఫున అరంగేట్రం చేసిన జస్ప్రీత్ బుమ్రా.. మూడు ఫార్మాట్లలో వరల్ బెస్ట్ పేసర్గా ఎదిగాడు. రిటైన్ చేసుకున్న ఐదుగురి ఆటగాళ్ల కోసం ముంబై ఇండియన్స్ రూ. 70 కోట్లు ఖర్చు చేసింది. ఆ జట్టు పర్స్లో ఇంకా రూ. 50 కోట్లు ఉన్నాయి. ఈ డబ్బుతోనే ముంబై మిగతా 17-19 మంది ఆటగాళ్లను కొనుగోలు చేయాల్సి ఉంది. ఐదుగురిని మాత్రమే రిటైన్ చేసుకోవడంతో ముంబై ఇండియన్స్‌కు ఒక ఆర్టీఎమ్ కార్డ్ అందుబాటులో ఉంటుంది. ఈ కార్డ్ ద్వారా ఇషాన్ కిషన్ను వేలంలో తిరిగి కొనుగోలు చేయవచ్చు. లేదా ఇతర ఆటగాళ్లను తీసుకోవచ్చు. తమ కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యానే కొనసాగుతా డని ముంబై ఇండియన్స్ స్పష్టం చేసింది. ఇక టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన తనకి ఈ ధర సరైనదేనని రోహిత్ శర్మ అభిప్రాయపడ్డాడు. 'రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత ఈ స్థానం నాకు సరైనదే అని భావి స్తున్నాను. జాతీయ జట్టుకు అత్యున్నత స్థాయిలో ప్రాతినిథ్యం వహిస్తున్న ఆటగాళ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని నేను నమ్ముతాను. నా రిటెన్షన్‌పై నేను సంతోషంగా ఉన్నాను'' అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

## సీఎస్కేలోకి రిషభ్ పంత్



ఐపీఎల్ 2025 మెగా వేలం నేపథ్యంలో 10 ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్ జాబితాలను వెల్లడించాయి. ఢిల్లీ క్యాపిటల్స్ తమ కెప్టెన్ రిషభ్ పంత్‌ను వేలంలోకి వదిలేసింది. టీమ్ మేనేజ్‌మెంట్‌తో ఏర్పడిన విభేదాలతోనే పంత్ వేలంలోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నెలాఖరులో జరిగే మెగా వేలంలో రిషభ్ పంత్ భారీ ధర పలకడం ఖాయమని క్రికెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రిషభ్ పంత్ కోసం జట్లన్నీ ప్రయత్నిస్తాయని, అతని అవసరం అన్నీ జట్లకు ఉందని చెబుతున్నారు. ఈ క్రమంలోనే అతను రూ. 25-30 కోట్లు పలుకుతాడని అంచనా వేస్తున్నారు. రిషభ్ పంత్ కోసం సీఎస్కేతో పాటు ఆర్సీబీ, కేకేఆర్, పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ వేలంలో పోటీపడుతాయని అభిప్రాయపడుతున్నారు. టీమిండియా మాజీ క్రికెటర్, సీఎస్కే దిగ్గజ క్రికెటర్ సురేశ్ రైనా మాత్రం రిషభ్ పంత్.. చెన్నై సూపర్ కింగ్స్‌లోకి వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పాడు. చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీతో కలిసి రిషభ్ పంత్ ఉండటాన్ని చూశానని తెలిపాడు. 'నేను ఈ మధ్యే ఢిల్లీలో మహేంద్ర సింగ్ ధోనీని కలిశాను. అక్కడే ధోనీతో పాటు రిషభ్ పంత్ ఉండ టాన్ని చూశాను. ఏదో ఒక పెద్ద మార్పు జరుగబోతోందని నాకు అనిపిస్తోంది. ఎవరో ఒకరు త్వరలోనే పసుపు జెర్సీ ధరించనున్నారు' అని జియో సినిమాతో రైనా అన్నాడు. అయితే పంత్ సీఎస్కేలోకి వెళ్తాడనే రైనా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఎందుకంటే రైనా సీఎస్‌కు సుదీర్ఘ కాలం ఆడాడు. ధోనీ తర్వాత చిన్న తాలాగా గుర్తింపు పొందాడు. అతనికి ధోనీతో మంచి సాన్నిహిత్యం ఉంది. అయితే.. ఢిల్లీలో రిషభ్ పంత్తో ధోనీ ఏం మాట్లాడాడు? అనే విషయం మాత్రం సురేశ్ రైనా వెల్లడించలేదు.

ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున 111 మ్యాచ్లు ఆడిన రిషభ్ పంత్ 35.31 సగటు, 148.93 స్ట్రైక్‌రేట్‌తో 3284 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీతో పాటు 18 హాఫ్ సెంచరీ లున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్ మొత్తం నలుగుర్ని రిటైన్ చేసుకుంది. టాప్ రిటెన్షన్‌గా అక్షర్ పటేల్‌ను రూ. 16.5 కోట్లకు, కుల్‌దీప్ యాదవ్‌ను రూ. 13.5 కోట్లకు, అభిషేక్ పోరెల్ను రూ. 4 కోట్లకు అట్టిపెట్టుకుంది. అనామక ప్లేయర్ అభిషేక్ పోరెల్ను రూ. 4 కోట్లకు తీసుకుంది. మరోవైపు చెన్నై సూపర్ కింగ్స్ రుతురాజ్ గైక్వాడ్ (రూ. 18 కోట్లు), రవీంద్ర జడేజా(రూ. 18 కోట్లు), మతీష పతీరణ (రూ. 13 కోట్లు), శివమ్ దూబే(రూ. 12 కోట్లు), మహేంద్ర సింగ్ ధోనీ(రూ. 4 కోట్లు)లను రిటైన్ చేసుకుంది. ధోనీ వారసుడిగా పంత్‌ను ఎంచుకోవాలని సీఎస్కే మేనేజ్మెంట్ భావిస్తోంది.

# పుష్ప-2 నుంచి శ్రీవల్లి, పుష్పరాజ్ రొమాంటిక్ పోస్టర్




అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో తెరకెక్కతున్న పుష్ప-2 మూవీ కోసం బన్నీ ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. డిసెంబర్ 5న ఈ మూవీ ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయనున్నట్లు మేకర్ ప్రకటించారు. గతంలో డిసెంబర్ 6న విడుదల చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. దీపావళి పండగ సందర్భంగా రష్మిక, అల్లు అర్జున్ రొమాంటిక్ పోస్టర్‌ను మేకర్ వదిలారు. ప్రస్తుతం పోస్టర్ వైరల్‌గా మారింది. పుష్ప ది రైజ్ చిత్రం పాన్ ఇండియా స్థానంలో బిగ్గెస్ట్ బ్లాక్ బాస్టర్‌గా నిలిచింది. ఆ తర్వాత పుష్ప-2 ది రూల్‌పై మూవీపై అంచనాలు భారీగా పెరిగాయి. ఈ మూవీని ఆరు భాషల్లో కలిపి 11,500 స్క్రీన్స్‌లో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఓవర్సీస్లో 5వేల స్క్రీన్స్, భారత్‌లో 6500 స్క్రీన్స్‌లో విడుదల కాబోతున్నట్లుగా తెలుస్తున్నది.

# బాలీవుడ్‌పై రెజీనా కీలక వ్యాఖ్యలు

2019లో విడుదలైన 'ఏక్ లడ్కీ కో దేఖా తో ఐసా లగా'తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు నటి రెజీనా. ప్రస్తుతం ఆమె దక్షిణాదితోపాటు హిందీలోనూ పలు చిత్రాలు చేస్తున్నారు. తాజాగా ఓ ఆంగ్ల వెబ్‌సైట్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె బాలీవుడ్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ పరిశ్రమలోకి అడుగుపెట్టిన సమయంలో నటీనటులకు ఎదురయ్యే సవాళ్ల గురించి మాట్లాడారు. ''దక్షిణాది నుంచి ఈ పరిశ్రమలోకి అడుగుపెట్టిన ఎంతోమంది భాషాపరమైన సమస్యలు ఎదుర్కొన్న వారే. భాష విషయంలో స్పష్టంగా లేకపోతే.. తమ ప్రాజెక్టుల్లోకి తీసుకోవడానికి ఆసక్తి చూపించరు. దక్షిణాదిలో అలా ఉండదు. హిందీ సినిమాల్లో నటించాలని నిర్ణయించుకున్నప్పుడు.. ముంబయిలోనే ఉండాలని, మీటింగ్స్‌లో పాల్గొనాలని తెలిపారు. పెద్దగా నచ్చక పోయినప్పటికీ అదే ఇక్కడ ముఖ్యమని అర్థమైంది. నాకోసం ఒక టీమ్ ఉంటుంది. అవకాశాల విషయంలో వాళ్లు నాకు సాయం చేస్తారు. నేను కేవలం ఆడిషన్లలో పాల్గొంటా'' అని చెప్పారు. ఇతర చిత్ర పరిశ్రమలతో పోలిస్తే బాలీవుడ్‌లో పోటీ ఎక్కువగా ఉంటుందన్నారు.



# రిషభ్ శెట్టికి థాంక్స్ చెప్పిన ప్రశాంత్‌వర్మ



'శ్రీ రాముడికి హనుమంతుడు ఇచ్చిన మాట ఏమిటి?' అనే ప్రశ్నకు సమాధానంగా తెరకెక్కుతోన్న చిత్రం 'జై హనుమాన్'. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ఇది రూపుదిద్దుకుంటోంది. ఆంజనేయ స్వామి పాత్రలో కన్నడ నటుడు రిషభ్ శెట్టి కనిపించనున్నారు. దీపావళి కానుకగా ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్ విడుదల చేయగా దానికి విశేష ఆదరణ లభించింది. ఈనేపథ్యంలో తన ప్రాజెక్ట్‌లో భాగమైన రిషభ్ శెట్టికి ధన్యవాదాలు చెప్పారు ప్రశాంత్ వర్మ. శుక్రవారం పోస్ట్ పెట్టారు. ''ఈ ప్రాజెక్ట్‌లో భాగమైన, జాతీయ అవార్డు అందుకున్న నటుడు రిషభ్ శెట్టికి ధన్యవాదాలు. హనుమాన్‌పై ఆయనకున్న భక్తి మరియు అసమానమైన అంకితభావం ఈ పాత్రకు నిజంగా జీవం పోశాయి. అద్భుతమైన పరివర్తన, పరిపూర్ణత, తిరుగులేని నిబద్ధత 'జై హనుమాన్' ని అసాధారణమైనదిగా ఆయన మార్చారు. ప్రపంచ వ్యాప్తంగా తన అభిమానులకు మరపురాని అనుభూతిని అందించడానికి ఆయన అన్నివిధాలా ప్రయత్నిస్తున్నారు. మీతో కలిసి ఈ ప్రయాణాన్ని ఆరంభించినందుకు ఆనందంగా ఉంది'' అని రాసుకొచ్చారు. ఫస్ట్ లుక్ ఫొటోషూట్‌కు సంబంధించిన ఫొటోని ఆయన పంచుకున్నారు.

# సంక్రాంతికి వస్తున్నాం..!




విక్టరీ వెంకటేశ్, అనిల్ రావిపూడి కాంబోలో మరో క్రేజీ మూవీ తెరకెక్కతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా సాగుతున్నది. ఈ చిత్రంలో వెంకటేశ్‌కు జోడీగా ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి ప్రియురాలిగా నటిస్తున్నది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్‌సిటీలో షూడింగ్ జరుగుతున్నది. పూర్తిస్థాయి ఎంటర్టైనర్‌గా వస్తున్న ట్రయాగింల్ క్రైమ్ డ్రామాని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు. తాజాగా మూవీ టైటిల్‌తో పాటు ఫస్ట్‌లుక్‌ని మేకర్స్ విడుదల చేశారు. మూవీకి 'సక్రాంతికి వస్తున్నాం' టైటిల్‌ని ఖరారు చేశారు. సినిమా సంక్రాంతికి విడుదల చేయనున్నట్లు తెలుస్తున్నది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో వెంకటేశ్ లుంగీ ధరించి.. గంభీరమైన భంగిమలో, స్పోర్టింగ్ షేడ్స్, తుపాకీ పట్టుకుని.. ఐశ్వర్య రాజేశ్ చీరలో.. మీనాక్షి చౌదరి మోడ్రన్ అవతార్లో కనిపించారు. మూవీ డబ్బింగ్ పనులు మొదలవగా.. షూటింగ్ చివరి దశకు చేరుకున్నది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా.. సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. చిత్రానికి స్క్రీన్‌ప్లే ఎస్ కృష్ణ, జీ ఆదినారాయణ అందించగా, వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు.

Printed and Published by **VUPPARI RAMESH KUMAR** on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, **EDITOR: VUPPARI RAMESH KUMAR**. RNI Reg No.TELTEL/2016/72952.